

రేపటి పీజీఆర్ఎస్ కార్యక్రమం రద్దు

» కలెక్టర్ విజయకృష్ణన్ వెల్లడి

అనకాపల్లి కలెక్టరేట్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రంజాన్ పండుగను పురస్కరించుకొని సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేశామని కలెక్టర్ విజయకృష్ణన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు. ఇదే విషయాన్ని ఎస్పీ తుహిన్‌సిన్హా కూడా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పత్రికా పఠనంతో ప్రపంచ జ్ఞానం

- నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ
- ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్‌లో పేపర్ చదవాలని సూచన
- వినూత్న ఒరవడితో ముందుకు సాగుతున్న 'ఆంధ్రజ్యోతి'
- 'సీఎంఆర్' గ్రూపు అధినేత మావూరి వెంకటరమణ
- పాఠకులకు ప్రోత్సాహకాలు అందజేయడం గొప్ప విషయం
- 'ఐకానిక' ప్రాజెక్టు మార్కెటింగ్ హెడ్ అవినాష్‌వర్మ
- లక్కీడ్రా ద్వారా 'ఆంధ్రజ్యోతి' 'కార్ అండ్ బైక్ రేస్' విజేతల ఎంపిక



'ఆంధ్రజ్యోతి' 'కార్ అండ్ బైక్ రేస్' యూనిట్ స్థాయి లక్కీ డ్రా విజేతలను ఎంపిక చేస్తున్న నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, ఐకానిక ప్రాజెక్ట్స్ మార్కెటింగ్ హెడ్ అవినాష్‌వర్మ, చిత్రంలో సర్క్యులేషన్ డైరెక్టర్ టి.రామకృష్ణారావు, బ్రాంచ్ మేనేజర్ కె.రామకృష్ణారావు, వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది ఉన్నారు.

విశాఖపట్నం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పత్రికా పఠనంతో ప్రపంచ జ్ఞానం లభిస్తుందని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పాఠకులకు కోటి రూపాయల విలువైన బహుమతులను అందించేందుకు 'ఆంధ్రజ్యోతి' నిర్వహించిన 'కార్ అండ్ బైక్ రేస్' యూనిట్ స్థాయి లక్కీ డ్రా కార్యక్రమం శనివారం సాయంత్రం అక్కయ్యపాలెంలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర పోలీస్ కమిషనర్ లక్కీ డ్రా ద్వారా ప్రథమ బహుమతి విజేతను ఎంపిక చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ పేపర్ చదవడం ద్వారా జ్ఞానం పెరుగుతుందని, చుట్టుపక్కల జరిగే విషయాలు కూడా తెలుస్తాయన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు పేపర్ పఠనం ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్‌లో పేపర్ చదవాలని సూచించారు. పేపర్ చేతితో పట్టుకుని చదివితేనే ఆ అనుభూతి వేరన్నారు. 'ఆంధ్రజ్యోతి' మంచి పేపర్ అని ప్రశంసించారు. మరో అతిథి సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ ... మిగతా 10వ పేజీలో

నూకాంబికకు పట్టు వస్త్రాల సమర్పణ

అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు



అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకువస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర. చిత్రంలో ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యేలు పంచకర్ల, కొణతాల, కలెక్టర్, ఎస్పీ ఉన్నారు.

అనకాపల్లి టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవాల ప్రారంభం సందర్భంగా శనివారం ఉదయం రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖా మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయానికి వచ్చిన మంత్రి రవీంద్ర, ఎంపీ సీఎం రమేశ్ దంపతులు, ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబులకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కలెక్టర్ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగశ్రీను, ఉత్సవ ప్రత్యేకాధికారిణి కె.శోభారాణి, ఈవో వెంపల్లి రాంబాబు స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఆలయంలోకి మంత్రి, ఎంపీ దంపతులు పట్టు వస్త్రాలు తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.

కల్యాణ మండపంలో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆలయ అర్చకులు ఆశీర్వాదం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగశ్రీనులు మం త్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సత్కరించి అమ్మవారి చిత్రపటాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పంచకర్ల రమేశ్‌బాబు, సుందరపు విజయ్‌కుమార్, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, కొప్పుల వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా, ఆర్డీవో షేక్ ఆయిషా, డీఎస్పీ శ్రావణి, ఉత్సవ కమిటీ సభ్యులు సూరే సతీశ్, దాడి రవికుమార్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, దాడి జయవీర్, పట్టణశాఖ అధ్యక్షుడు డాక్టర్ కేకేవీపీ నారాయణరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. కాగా కొత్త అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి బాలాలయంలోని అమ్మవారిని దర్శించుకున్నారు.

రూ.10 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం

నూకాంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మాణాన్ని రూ.10 కోట్లతో చేపడుతున్నట్టు ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కృషి ఫలితంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నూకాంబిక జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఆనందదాయకమన్నారు. దేవాలయ నిర్మా ణం, అభివృద్ధి పనులు పూర్తయిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు.

ఐపీఎల్ సందడి

నేడే ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య మ్యాచ్

- కీలక సమరానికి వేదికగా ఏసీఏ-వీడీసీఏ స్టేడియం
- 'సన్‌రైజర్స్'లో ప్రత్యేక ఆకర్షణగా లోకల్ బాయ్ నితీశ్‌కుమార్‌రెడ్డి, ఇషాన్ కిషన్
- ఢిల్లీ క్యాపిటల్స్‌లో అశుతోష్‌శర్మ









విశాఖపట్నం-స్పోర్ట్సు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): క్రీడాభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య ఐపీఎల్ మ్యాచ్‌కు మరికొద్ది గంటల్లో ప్రారంభం కానున్నది. ఇందుకు పీఎం పాలెంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.

ఈ సీజన్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో అనూహ్య విజయంతో శుభారంభం చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాళ్లు...హోం గ్రౌండ్‌లో ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు జరిగే రెండో మ్యాచ్‌లో కూడా గెలుపొందాలనే పట్టుదలతో ఉన్నారు. ఇక టైటిల్ ఫేవరెట్ జట్లలో ఒకటైన సన్‌రైజర్స్ హైదరాబాద్...తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై విజయం సాధించి, రెండో మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ చేతిలో ఓటమి పాలైంది. ఢిల్లీ క్యాపిటల్స్‌పై విజయమే లక్ష్యంగా బరిలో దిగుతోంది.

ఆకర్షణగా నితీష్, ఇషాన్, అశుతోష్

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో లోకల్ బాయ్ నితీష్‌కుమార్‌రెడ్డి, తొలిమ్యాచ్‌లో సెంచరీతో చెలరేగిన ... మిగతా 10వ పేజీలో

జిల్లాకు రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులు

- నర్సీపట్నం, మాడుగుల, చోడవరం నియోజకవర్గాల్లోనూ పారిశ్రామిక అభివృద్ధికి చర్యలు
- వైసీపీ నేతల అవినీతిపై త్వరలో విచారణ
- ఎంపీ సీఎం రమేశ్



మాట్లాడుతున్న సీఎం రమేశ్

అనకాపల్లి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): దేశంలో ఏ పార్లమెంట్ నియోజకవర్గంలో జరగని విధంగా రానున్న రోజుల్లో రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులతో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని, గత ఐదేళ్లలో జిల్లాకు చెందిన వైసీపీ నాయకులు చేసిన అవినీతి, అక్రమాలపై త్వరలోనే విచారణ జరిపించి కేసులు నమోదు చేస్తామని ఎంపీ సీఎం రమేశ్ తెలిపారు. అనకాపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరుల ... మిగతా 10వ పేజీలో

గ్రేటర్ బడ్జెట్ రూ.4,601.4 కోట్లు

» ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్



మాట్లాడుతున్న మేయర్ హరివెంకటకుమారి

విశాఖపట్నం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ)కు సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.4,601.4 కోట్లతో రూపొందించిన బడ్జెట్‌ను కౌన్సిల్ శనివారం ఏకగ్రీవంగా ఆమోదించింది. మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం జరిగింది. ఇన్‌చార్జి కమిషనర్ హోదాలో కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ హాజర య్యారు. మేయర్ హరివెంకటకుమారి బడ్జెట్ ముసాయిదాలోని అంశాలతోపాటు జీవీఎంసీకి వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయం అంచనాలతోపాటు వివిధ విభాగాల ద్వారా చేసే ఖర్చులకు సంబంధించిన వివరాలను చదివి వినిపించారు. సీపీఎం కార్పొరేటర్ బి.గంగారావు మాట్లాడుతూ బడ్జెట్‌ను పూర్తిగా అంకెలతో నింపేశారని, వాస్తవ ఆదాయం, ఖర్చులను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన ఆదాయం, వ్యయాల వివరాలను సభకు వివరించాలని మేయర్‌ను కోరారు. దీనికి చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో సాధారణ నిధులు, క్యాపిటల్ రెవెన్యూ కింద రూ.1,374 కోట్లు ఆదాయం వచ్చిందని, జనరల్ ఫండ్, ప్రాజెక్టులు, మూలధన వ్యయం మార్గాల్లో రూ.1,525 కోట్లు ఖర్చు చేశామన్నారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జీవీఎంసీ ఆదాయాన్ని జీవీఎంసీయే ఖర్చు పెట్టుకునేందుకు వీలుగా సీఎఫ్ ఎంఎస్‌ను పూర్తిగా రద్దు చేశారన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబును అభినందిస్తూ కౌన్సిల్ తీర్మానం చేయాలని కోరారు. రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు మాట్లాడుతూ తన కోటాలో రూ.10 కోట్లు నిధులు వస్తాయని, నగర పరిధిలోనే ఖర్చు చేస్తానని హామీ ఇచ్చారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



టీడీపీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, పీలా గోవింద, తదితరులు.

పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం ·10లో

నేడు మంత్రి నారా లోకేశ్ రాక



విశాఖపట్నం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆదివారం నగరానికి రానున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 1.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. విమానాశ్రయం నుంచి పీఎం పాలెం క్రికెట్ స్టేడియానికి వెళ్లి ఐపీఎల్ మ్యాచ్ తిలకిస్తారు. మ్యాచ్ ముగిసిన అనంతరం రాత్రి 7.40 గంటలకు టీడీపీ కార్యాలయానికి చేరుకుని అక్కడ బస చేస్తారు. ఈనెల 31వ తేదీ ఉదయం బీచ్ రోడ్డులో శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.

అచ్యుతాపురం రోడ్డు పనులకు శంకుస్థాపన

అనకాపల్లి: అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసేందుకు మంత్రి నారా లోకేశ్ సోమవారం అచ్యుతాపురం రానున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు తెలిపారు. అనంతరం ఆయన ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లాలోని కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

టీడీపీ సీనియర్ నేత శేషుకుమార్ మృతి

- శుక్రవారమే నర్సీపట్నం ఏఎంసీ చైర్మన్‌గా నియామకం
- స్పీకర్ అయ్యన్నపాత్రుడు దిగ్భ్రాంతి





శేషుకుమార్ పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు (ఇన్‌సెట్‌లో) శేషుకుమార్ (ఫైల్)

మాకవరపాలెం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రుత్తల శేషుకుమార్(47) కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ శనివారం మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజునే ఆ పార్టీ సీనియర్ నేత మృతి చెందడంతో శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రుత్తల శేషుకుమార్ నియమితులయ్యారు. శేషుకుమార్ మాకవరపాలెంలో బలమైన టీడీపీ నేతగా ఎదిగారు. ఆయనకు భార్య కృష్ణవేణి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శేషుకుమార్ సర్పంచ్‌గా, జడ్పీటీసీగా, రెండుసార్లు టీడీపీ మండల అధ్యక్షులుగా పనిచేశారు. అలాగే ఆయన తల్లి చిన్నయ్యమ్మ ఎంపీపీగా పనిచేశారు. ఆయన మరణవార్త విన్న వెంటనే స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, సతీమణి చింతకాయల పద్మావతి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ మాకవరపాలెం చేరుకొని పార్థివదేహం వద్ద నివాళులర్పించారు. శేషుకుమార్‌కు నివాళులర్పించిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆర్‌పై పాత్రుడు, టీడీపీ సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు, నంద కిషోర్, రుత్తల జోగిపాత్రుడు తదితరులు ఉన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేశ్, ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు నివాళులర్పించారు.

పది మంది పోక్సో నిందితులపై రౌడీ షీట్లు

- వారి కదలికలపై నిఘా
- డీఎస్పీ శ్రీనివాసరావు



డీఎస్పీ శ్రీనివాసరావు

నర్సీపట్నం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): బాలికల రక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వారిపై లైంగిక దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. పోక్సో కేసులు నమోదైన నిందితులపై రౌడీ షీట్లు తెరవాలని హోం మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ నేపథ్యంలో నర్సీపట్నం సబ్ డివిజన్‌లో పది మంది పోక్సో నిందితులపై రౌడీ షీట్లు తెరిచారు. నక్కపల్లిలో ఇద్దరు, గొలుగొండలో ఇద్దరు, నర్సీపట్నం పట్టణ పోలీసు పరిధిలో ఇద్దరు, ఎస్.రాయవరంలో ఇద్దరు, నాతవరం, కోటవురట్లలో ఒక్కొక్కరిపై పోలీసులు రౌడీ షీట్లు తెరిచారు. పదేళ్ల క్రితం నుంచి కేసులు నమోదైన నిందితులు కూడా ఇందులో ఉన్నారు. బాలికలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులకు పాల్పడితే ఉపేక్షించవద్దని జిల్లా ఎస్పీ ఆదేశాలతో వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలోని పోక్సో కేసుల్లో పది మంది నిందితులపై రౌడీ షీట్లు తెరిచినట్టు డీఎస్పీ శ్రీనివాసరావు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. వీరి కదలికలపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు.



రోడ్డు విస్తరణకు సహకరించండి

▸▸ నిర్వాసితుల సమావేశంలో ఎమ్మెల్యే 'సుందరపు'



నిర్వాసితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయకుమార్

అచ్యుతాపురం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : అచ్యుతాపురంలో రోడ్డు విస్తరణకు నిర్వాసితులంతా సహకరించాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కోరారు. శనివారం ఇక్కడ ఆయన స్వగృహంలో భూ నిర్వాసితులతో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అచ్యుతాపురంలో రోడ్ల విస్తరణ అత్యంత ముఖ్యమన్నారు. ఈ పనులు జరిగితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు మాట్లాడుతూ తమకు పరిహారం నగదు రూపంలోనే కావాలని కోరారు. దీనికి ఆయన స్పందిస్తూ ప్రస్తుతం ప్రభుత్వం నగదు ఇచ్చే పరిస్థితిలో లేదన్నారు. టీడీఆర్ బాండ్లు ఇస్తుందని, దీని వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. నగదు కన్నా బాండ్ల ద్వారా అధిక లాభాలున్నాయన్నారు. దీనిపై కమిటీ వేసి, నిర్వాసితులకు ఇబ్బందులు లేకుండా తాను చూసుకుంటానని భరోసా ఇస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో బీజేపీ నాయుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, బైలపూడి శ్రీరామదాసు, పల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

పరిహారం టీడీఆర్ బాండ్ల రూపంలో ఇస్తే భూములు ఇచ్చేది లేదు

▸▸ మంత్రి లోకేశ్‌ను కలిసేందుకు నిర్వాసితుల నిర్ణయం



భవిష్యత్తు కార్యాచరణపై చర్చలు జరుపుతున్న నిర్వాసితులు

మునగపాక, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణకు సంబంధించి పరిహారం టీడీఆర్ బాండ్ల రూపంలో ఇవ్వాలనుకుంటే భూములు ఇవ్వబోమని నిర్వాసితులు హెచ్చరించారు. స్థానిక సహకార సంఘం వద్ద శనివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ గవర కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ టీడీఆర్ బాండ్ల అంశం నిర్వాసితుల కంటికి నిద్రలేకుండా చేస్తున్నందున పరిహారం ఏ రూపంలో చేస్తారో చెప్పాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భూసేకరణకు టీడీఆర్ బాండ్లు ఇచ్చిన సందర్భాలు ఎక్కడా లేవని చెప్పారు. బొడ్డేడ రామచంద్రరావు మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీన అచ్యుతాపురం పర్యటనకు వస్తున్న ఐటీ మంత్రి నారా లోకేశ్‌ను కలవాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆడారి గణపతి అచ్చింనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాండ్రేగుల జగ్గారావు, పెంటకోట జగన్నాథరావునాయుడు, సూరిఅప్పారావు, బొద్దపు శ్రీరామ్మూర్తితో పాటు వందల సంఖ్యలో నిర్వాసితులు పాల్గొన్నారు.



అచ్యుతాపురం మండలం నునపర్తిలో వేడుకకు హాజరైన పార్టీ శ్రేణులు



మునగపాక మండలం నాగులాపల్లిలో..

మిన్నంటిన టీడీపీ ఆవిర్భావ సంబరాలు



ఎలమంచిలిలో టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రగడ నాగేశ్వరరావు, పప్పల చలపతిరావు



రాంబిల్లి మండలం హరిపురంలో...

ఎలమంచిలి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఎలమంచిలిలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు మరింత కోలాహలంగా జరిగాయి. ప్రగడతో పాటు మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు పార్టీ జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయ్‌బాబు, జిల్లా నాయకులు కొఠారు సాంబ, రాజాన నారాయణమ్మ, రాజాన సూర్యనాగేశ్వరరావు, దాడి ముసిలినాయుడు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గొర్లె నానాజీ, ఆడారి రమణబాబు, మండల శాఖ అధ్యక్షుడు ఇత్తంశెట్టి రాజు, సర్పంచ్ ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, బొద్దపు శ్రీనివాసరావు, ఆడారి ఆదిమూర్తి, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, కరణం రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే, పేట బయ్యవరంలో తెలుగు యువత అధ్యక్షుడు గొన్నాబత్తుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలను జరిపారు. పురుషోత్తపురం, ఏటికొప్పాక గ్రామాల్లోనూ ఘనంగా జరిగాయి.

అచ్యుతాపురం మండలంలో...

అచ్యుతాపురం/అచ్యుతాపురం రూరల్ : మండలంలోని ప్రతి గ్రామంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా నాయకులు పార్టీ జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నునపర్తిలో టీడీపీ సీనియర్ నాయకుడు రెడ్డి నగేశ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను జరిపారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా జనరంజకమైన పాలన అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొంప నరసింహనాయుడు, రెడ్డి శ్రీనులతో పాటు నడింపల్లి, జేపీ అగ్రహారం, అయితివానిపాలెంల నుంచి భారీగా పార్టీ శ్రేణులు పాల్గొదనాశ్రేణులు పాల్గొన్నాయి. అలాగే పూడిమడక, ఆవరాజాం, జగ్గన్నపేట, మడుతూరు, ఎంజేపురం, అచ్యుతాపురం, మోసయ్యపేట, రామన్నపాలెంలలో టీడీపీ పతాకావిష్కరణ చేశారు. ఈకార్యక్రమాల్లో జనపరెడ్డి నర్సింగరావు, డ్రీమ్స్ నాయుడు, మేరుగు బాపునాయుడు, శనివాడ ఆనందరావు, మళ్ల సాంబశివరావు, పుర్రే శ్రీనివాస యాదవ్, వియ్యపు నానాజీ, పతివాడ చిన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే, కొండకర్లలో ఆ పార్టీ నాయకులు చిట్టిబాబు, ఉప్పవరంలో కొలగాని శేషు , ఆవరాజంలో సర్పంచ్ వియ్యపు నానాజీ, జగ్గన్నపేటలో ఆడారి సాంబశివరావుల ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను జరిపారు. ఎన్టీఆర్ విగ్రహాలకు వారంతా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు ధర్మిరెడ్డి నాయుడు(డ్రీమ్స్ నాయుడు), చొప్పా రమణ, పుర్రే శ్రీనివాస్, మారిశెట్టి నాగేశ్వరరావు, ఆడారి వెంకట అప్పారావు, చందక శ్రీనివాసరావు, మల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి మండలంలో...

రాంబిల్లి : మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిపురంలో యాదవ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు పార్టీ జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే, హరిపురం, మూలజంప, వాడనర్సాపురం, దిమిలి, మర్రిపాలెం, జడ్.చింతువా తదితర గ్రామాల్లోనూ ఈ వేడుకలను ఆయా నాయకులు జరిపారు.

మునగపాక మండలంలో...

మునగపాక : టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించారు. మునగపాకతో పాటు నాగులాపల్లి, తిమ్మరాజుపేట, వాడ్రాపల్లి తదితర గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు జెండాలను ఎగురవేసి, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అ వేడుకల్లో గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు దాడి ముసిలినాయుడు, దొడ్డి శ్రీనివాసరావు, మళ్ల వరహా నర్సింగరావు, టీవీరమణ, సూరిశెట్టి రాము, దాడి శివ, మళ్ల శేషు తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్ పర్యటనను విజయవంతం చేయండి : ప్రగడ



సమావేశంలో మాట్లాడుతున్న ప్రగడ నాగేశ్వరరావు

ఎలమంచిలి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : అచ్యుతాపురం- అనకాపల్లి మధ్య కోట్లాది రూపాయలతో చేపట్టనున్న రహదారి పనుల శంకుస్థాపనకు ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం హాజరు కానున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తిచేసినట్టు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పనుల శంకుస్థాపనకు ముందు పార్టీ ప్రధాన నేతలతో మంత్రి లోకేశ్ సమావేశం ఉంటుందన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకు వెళ్లనున్నట్టు చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ మంత్రి లోకేశ్ పర్యటనను అంతా విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయ్‌బాబు, నాయకులు రాజాన నారాయణమ్మ, కొఠారు సాంబ, రాజాన సూర్య నాగేశ్వరరావు, గొర్లె నానాజీ, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులు శాంతి ర్యాలీ

రాంబిల్లి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతుని నిరసిస్తూ శనివారం రాంబిల్లిలో మండల పాస్టర్స్ ఫెలోషిప్, క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్ష, కార్యదర్శులు కె.జేమ్స్, జాషువారాయ్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. క్రైస్తవుల్లో ఉన్న భయాందోళనలు తొలగిపోయే విధంగా పోలీసులు ఈ కేసును విచారణ జరిపి న్యాయం చేయాలన్నారు. ఈ ర్యాలీకి సీపీఎం మండల కార్యదర్శి జి.దేముడునాయుడు మద్దతు తెలిపారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రాం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు చర్చిలకు చెందిన పాస్టర్లు ఎం.సుధీర్, వి.కాలేబు, పీటర్, కృపారావు, సైమన్‌పీటర్, రాజాఫినిహాస్ తదితరులు పాల్గొన్నారు.



రాంబిల్లి మండలం కొప్పగొండుపాలెంలో నూకాంబికకు పూజలు

భక్తిశ్రద్ధలతో నూకాంబిక అమ్మవారి జాతర

ఎలమంచిలి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : కొత్త అమావాస్య సందర్భంగా నూకాంబిక అమ్మవారి జాతరను శనివారం గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. ఎలమంచిలి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల నూకాంబిక ఆలయంలో వేకువజాము నుంచి విశేష పూజలు ప్రారంభమయ్యాయి. మునిసిపాలిటీలోని పెదపల్లి, యర్రవరం, కొక్కిరా పల్లి, సోమలింగపాలెం, తెరువుపల్లిలతో పాటు మండలంలోని ఏటికొప్పాక, పీఏన్‌ఆర్‌పేట, పులపర్తి, లక్కవరం గ్రామాల్లోనూ పండగను నిర్వహించారు.

రాంబిల్లి : మండలంలోని నూకాంబిక అమ్మవారి జాతరను గ్రామ గ్రామాన అత్యంత వైభవోపేతంగా జరిపారు. వెల్చూరు, రాజుకోడూరు, కొప్పగొండుపా లెం, దిమిలి, అప్పారాయుడుపాలెం తదితర గ్రామాల్లోని ఆలయాలకు వేకువజాము నుంచి భక్తుల తాకిడి ఆరంభమైంది.

మునగపాక : కొత్త అమావాస్య వేడుకను మండల వాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పల్లపు ఆనందపురంలో నూకాంబికా అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. అదే విధంగా మునగపాకలో మళ్ల నాగన్న కల్లాల వద్ద వేపచెట్టుపై వెలసిన నూకాంబికా అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

సమస్యల పరిష్కారంలో ఎందుకీ నిర్లక్ష్యం?

▸▸ మండల సమావేశంలో సర్పంచుల నిలదీత



అధికారులను నిలదీస్తున్న శ్రీరాంపురం సర్పంచ్ కృష్ణప్రసాద్

పాయకరావుపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సమస్యలను దృష్టికి తీసుకువస్తున్నా అధికారులు ఎందుకు పరిష్కరించడంలేదని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ ఇసరపు పార్వతి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖకు సంబంధించి ఆర్ఐ త్రినాథ్ మాట్లాడుతుండగా శ్రీరాంపురం సర్పంచ్ గారా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తమ గ్రామంలో అధికారులు ప్రభుత్వ భూమిని గుర్తించి మూడేళ్లవుతున్నా, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఎందుకు కేటాయించలేకపోయారని నిలదీశారు. వెంకటనగరం సర్పంచ్ వంకా వెంకటరమణ మాట్లాడుతూ కేశవరం రెవెన్యూలో 1999లో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన డీ పట్టా భూములు విక్రయం జరిగాయన్నారు. ఎంఈఓ కేఎస్ గాంధీ మాట్లాడుతున్న సమయంలో సర్పంచ్ వంకా వెంకటరమణ మాట్లాడుతూ వెంకటనగరంలో పాఠశాలను ఆనుకుని శిథిలావస్థలో ఉన్న తుపాను రక్షిత భవనాన్ని తొలగించాలని కోరినా పట్టించుకోలేదని వాపోయారు. శ్రీరాంపురం సర్పంచ్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఎస్.నర్సాపురం జడ్పీ హైస్కూల్ చుట్టూగల పాఠశాల మొత్తం స్థలాన్ని సర్వే చేయించి ప్రహరీగోడ ఎందుకు నిర్మించలేకపోయారని ప్రశ్నించారు. ఎంపీడీఓ ఎ.జయప్రకాశరావు, వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి, పీఆర్ డీఈ హరి, ఈఓ పీఆర్డీ సీహెచ్.చంద్రశేఖర్, ఏఎస్ఐ గోవిందరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులుపాల్గొన్నారు.

'పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ చేపట్టాలి'



పాయకరావుపేటలో శాంతిర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్లు, దళిత నాయకులు

పాయకరావుపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలని మండల పాస్టర్ల ఫెలోషిప్ సంఘం నాయకులు, దళిత నాయకులు డిమాండ్ చేశారు. పాస్టర్ ప్రవీణ్ మృతికి సంతాపంగా శనివారం సాయంత్రం స్థానిక పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు పెదపాటి మేఘరంజన్, నెలపర్తి అర్జున్, పల్లా విలియంకేరి, అపోస్తులు ఎం.దానియేల్, దయారత్నం, పాస్టర్ ఎసయ్య, ఎన్.సాల్మన్‌రాజు, ప్రేమ్‌కుమార్, అనిల్, సువార్తరాజుపాల్గొన్నారు.

నేడు 'పేట'లో ట్రాఫిక్ ఆంక్షలు

పాయకరావుపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : పాయకరావుపేటలో ఆదివారం చిలకల తీర్థం సందర్భంగా మధ్యాహ్నం 3 నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్టు సీఐ జి.అప్పన్న తెలిపారు. ఆ సమయంలో విశాఖపట్నం, అనకాపల్లి తదితర ప్రాంతాల నుంచి పాయకరావుపేట వచ్చే బస్సులు, ఇతర వాహనాలు పట్టణంలో వై జంక్షన్ వరకు, అలాగే, కాకినాడ, రాజమహేంద్రవరంలనుంచి వచ్చే వాహనాలు తుని గొల్ల అప్పారావు సెంటర్ వరకు మాత్రమే అనుమతిస్తామన్నారు.

ప్రజా ఫిర్యాదులపై సమీక్ష

నక్కపల్లి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన వినతులపై మండల ప్రత్యేకాధికారి పి.ప్రసాద్ ఆరా తీశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ మేరకు తహసీల్దార్ నర్సింహమూర్తి, ఎంపీడీవో సీతారామరాజుతో ఆయన చర్చించారు.

చలివేంద్రం ప్రారంభం

కోటవురట్ల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): సానిక ముస్లింవీధిలో మర్రిచెట్టువద్ద శనివారం చలివేంద్రం ఎంపీటీసీ సభ్యుడు పి. సూర్యారావు ప్రారంభించారు. నవజవాన్ యువత సేవలను కొనియాడారు. వార్డు మెంబరు ఖాసీంబాబు, కోఆప్షన్ సభ్యులు ఖుదాబాషా, బషీర్‌వుద్దీన్, ఆలీబాబా పాల్గొన్నారు.



పాయకరావుపేటలో టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న చిట్టిబాబు, నాయకులు



నక్కపల్లిలో

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

పాయకరావుపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను తదితరుల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంది కాశీవిశ్వనాథం, కంకిపాటి వెంకటేశ్వరరావు, చింతకాయల రాంబాబు, మజ్జూరి నారాయణరావు, పల్లా విలియంకేరి, వేములపూడి అప్పారావు, పెదిరెడ్డి నాగవెంకటరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాయకరావుపేట రూరల్: సత్యవరంలో ఎన్టీ రామారావు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జి కంకిపాటి వెంకటేశ్వరరావు, నాయకులు పెదిరెడ్డి శ్రీరాములు, అక్కిరెడ్డి నూకరాజు, కంచి మాణిక్యం, ఏనుగు చిన్నా, కీర్తి సీతారాం, శిదిరెడ్డి నాగేశ్వరరావు, బి. నాగేశ్వరరావు, కీర్తి నాగేశ్వరరావు, ఏనుగు గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్లలో..



ఎస్.రాయవరం: గుడివాడలో నీటి ట్యాంకును ప్రారంభిస్తున్న వెంకటరాజు

కోటవురట్ల: టీడీపీ నాయకులు వేచలపు జనార్దన్ ఆధ్వర్యంలో పాములవాకలో ఆ పార్టీ ఆవిర్భావ వేడుకలు జరిగాయి. కోటవురట్లలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులో సూర్యారావు మాట్లాడారు. సీనియర్ నాయకులు వేచలపు బాస్కరరావు. బోడపాలెం బ్రదర్స్ నానిబాబు, సత్యనారాయణ, తెలుగు యువత మండల అధ్యక్షులు తిరుమలరావు, సుంకర బాబ్జీ, నాయకులు జానకీ హరి పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో..

ఎస్. రాయవరం: వెంకటాపురంలో టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, గుడివాడలో మాజీ అధ్యక్షుడు ఎన్ వెంకటరాజు, అడ్డరోడ్డులో సీనియర్ నేత గుర్రం రామకృష్ణ, పెట్టుగోళ్లపల్లిలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి అల్లు నరసింహమూర్తి ఆధ్వర్యంలో టీడీపీ జెండా ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ యేజెర్ల వినోద్‌రాజు, నాయకులు తుంపాల నాగేశ్వరరావు, యేజెర్ల నవీన్‌రాజు, పల్లెల జగ్గారావు, భీమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గుడివాడ గ్రామానికి చెం దిన మాజీ సర్పంచ్, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు నల్లపరాజు వెంకటరాజు తన సొంత నిధులతో తాగునీటి ట్యాంకును సిద్ధం చేశారు. దీనిని, టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం గ్రామస్థుల సమక్షంలో ప్రారంభించారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు మామిడి కృష్ణ, బి. వరహాలు, దూళి అప్పారావు, పి గణపతిరాజు, కృష్ణ, వంశీ పాల్గొన్నారు.

నక్కపల్లిలో..

నక్కపల్లి: నక్కపల్లి, ఉపమాక, గొడిచెర్ల, డీఎల్ పురం, దేవవరం, వేంపాడు, కాగిత, చినదొడ్డిగల్లు, జానకయ్యపేట తదితర గ్రామాల్లో టీడీపీ వ్యవస్థాపక దినోత్సవం జరిగింది. పార్టీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్, నాయకులు కొండబాబు, కురందాసు నూకరాజు, బుజ్జి, దేవర సత్యనారాయణ, వైబోయిన రమణ, గింజాలలక్ష్మణరావు ఉన్నారు.



కోటవురట్లలో జెండా ఆవిష్కరణ..

భారత రాజ్యాంగం చాలా గొప్పది: తహసీల్దార్

నక్కపల్లి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే భారత రాజ్యాంగం చాలా గొప్పదని, పౌరులందరికీ సమానహక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించినట్టు స్థానిక తహసీల్దార్ నర్సింహమూర్తి అన్నారు. మండలంలోని చినదొడ్డిగల్లు ఎస్సీ కాలనీలో శనివారం పౌరహక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎవరైనా పౌరహక్కులను కాలరాసినా, భంగం కలిగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత గొల్లపల్లి నాగు జట్టు



విజేత జట్టుకి షీల్డు అందజేస్తున్న దృశ్యం

పాయకరావుపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): దివంగత ప్రముఖ బిల్డర్ మనీష్ పేరిట పట్టణంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నీలో గొల్లపల్లి నాగు టీమ్ విజేతగా నిలిచింది. స్థానిక వాటర్ క్రాస్ గ్రౌండ్‌లో శనివారం గొల్లపల్లి నాగు, యోహాను టీమ్‌ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ జరిగింది. గొల్లపల్లి నాగు టీమ్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. అనంతరం మనీష్ కుటుంబ సభ్యులు నైనాల శ్రీనివాస్, విశ్రాంత హెచ్‌ఎం చించలపు సత్యనారాయణ విజేత టీమ్‌కి బహుమతులు పంపిణీ చేశారు. పేద కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో క్రికెటర్లు గొల్లపల్లి నాగు, గుడ్డం చలపతి, ధనిశెట్టి బాబీ, ఎజ్జల చందు, ఎం.నూకరాజు, అరుణ్, సంతోష్, నానీ, జీవీఎల్.రమేశ్, భార్గవ్ పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి: డీఎంహెచ్‌వో



రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో రవికుమార్

ఎస్. రాయవరం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మె రుగైన వైద్యం అందించాలని డీఎంహెచ్‌వో పి. రవికుమార్ తెలిపారు. మండలంలోని సర్వసిద్ధి పీహెచ్‌సీను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులతో పాటు వైద్య సిబ్బంది సమయపాలన పాటించకుంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఫార్మాసిస్ట్ రీటా రత్నం, ల్యాబ్ టెక్నీషియన్ హరినాథ్ , ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ దీపిక, టి. నాగేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా కొత్త అమావాస్య ఉత్సవాలు

పాయకరావుపేట రూరల్, మార్చి29 (ఆంధ్ర జ్యోతి): కొత్త అమావాస్య పురస్కరించుకుని శనివారం మంగవరం, కుమారపురం, సత్యవరం, మాసాహెబ్‌పేట, నామవరం, తదితర గ్రామాల్లో నూకాలమ్మ తల్లి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మొక్కులు తీర్చుకున్నారు.

పాయకరావుపేట: స్థానిక కంటోన్‌మెంట్ ఏరియాలోని నూకాలమ్మ ఆలయానికి పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు దర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించారు.గరగల సంబరం నిర్వహించారు.శుక్రవారం రాత్రి జాతర నిర్వహించారు.

కోటవురట్ల: మండలంలోని కైలాసపట్నం గ్రామంలో నూకాలమ్మతల్లిని మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, గ్రామ ఉపసర్పంచ్ సిద్దాబత్తుల నాగేశ్వరరావు దర్శించుకున్నారు. అనంతరం జడ్పీటీసీ సభ్యులు సిద్దాబత్తుల ఉమాదేవి దంపతులు, సత్తిబాబు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు.

ఎస్. రాయవరం: తిమ్మాపురంలో నూకాంబికని టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్దం, సీనియర్ నేత గుర్రం రామకృష్ణ, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు కర్రి సత్యనారాయణలతోపాటు సీఐ రామకృష్ణ దర్శించుకున్నారు. గుడివాడలోని అమ్మవారిని టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ఎన్ వెంకటరాజు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గెడ్డపాలెం, చినగుమ్ములూరు, కోనవానిపాలెంతదితర గ్రా మాల్లో పండగను ఘనంగా నిర్వహించారు.



కైలాసపట్నంలో నూకాలమ్మ సన్నిధిలో ఎమ్మెల్సీ డీవిసూర్యనారాయణరాజు, నాగేశ్వరరావు



పాయకరావుపేటలోని నూకాలమ్మ అమ్మవారు

నక్కపల్లిలో..

నక్కపల్లి సహా అనేక గ్రామాల్లో కొత్తమావాస్య జాతర ఘనంగా జరిగింది. నూకాలమ్మను మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

నూకాంబికకు నీరా'జనం'

▸ ఊరూరా.. అత్యంత భక్తిశ్రద్ధలతో కొత్త అమావాస్య వేడుకలు ▸ ఆలయాలకు పోటెత్తిన భక్తులు ▸ అనకాపల్లిలో నేత్రపర్వంగా అమ్మవారి జాతర


అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో నూకాంబికకు హారతి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు


తాకాశివీధి నూకాంబిక ఆలయంలో ఎంపీ దంపతులను సత్కరిస్తున్న రాజేష్

అనకాపల్లి టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర పట్టణంలో అత్యంత వైభవోపేతంగా జరుగుతోంది. ఇందులో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి శనివారం రాత్రి ఆలయ అర్చకులు హారతి ఇచ్చి విశేష పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి దర్శించుకున్నారు. గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఎంపీ కార్యాలయ ఇన్‌చార్జి విజయ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విగ్రహాన్ని తయారు చేసిన దిగుమర్తి రామ్మూర్తిని, ఆయన బృందాన్ని సురేంద్ర సత్కరించారు. వేదికపై విశాఖకు చెందిన నాట్యతరంగిణి అకాడమీ నాట్యాచారిణి ఎం.లీలావతి ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అందరినీ ఆకట్టుకుంది. అలాగే, ఇక్కడి తాకాశి వీధిలోని నూకాంబిక ఆలయంలో కొత్త అమావాస్య జాతర అత్యంత ఘనంగా జరిగింది. ఎంపీ సీఎం రమేష్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. వీరిని ఉత్సవ కమిటీ చైర్మన్ తాకాశి రాజేష్, జనసేన నాయకులు గెడ్డం బుజ్జి, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త తాకాశి కన్నబాబులు సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అలాగే టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ దంపతులతో పాట పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. నూకాంబిక ఆలయం ఆవరణలో శుక్రవారం రాత్రి అమ్మవారి అంబలం పూజను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి మాలధారణ సంఘం వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడకల్లో ప్రముఖ బిల్డర్లు కాండ్రేగుల నాయుడు, కాండ్రేగుల శ్రీరామ్ అమ్మవారికి పూజలు జరిపారు.

పరవాడ : కొత్త అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా శనివారం నూకాంబిక పండుగను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కొలువైన అమ్మవారిని భక్తులు దర్శించుకొని పసుపు, కుంకుమలను సమర్పించి మొక్కుల చెల్లించుకున్నారు. పరవాడలో నూకాంబిక అమ్మవారిని ఎంపీపీ పైలా వెంకట పద్మలక్ష్మి శ్రీనివాస్ దంపతులతో పాటు సర్పంచ్ శిరపురపు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ పైలా అప్పారావు, స్థానిక నాయకులు పైలా రామచంద్రరావు, రెడ్డి శ్రీనివాసరావు, పైలా పోతినాయుడు, పైలా బుజ్జి తదితరులు దర్శించుకున్నారు. అలాగే గ్రామాల్లో నూకాంబిక ఆలయాల వద్ద భారీ అన్నసమారాధనలు ఏర్పాటు చేశారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను ఊరేగించారు. అనంతరం ఆలయాల వద్ద అనుపోత్సవం జరిపారు. రాత్రి ఏర్పాటైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

లంకెలపాలెం : కొత్త అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని లంకెలపాలెం, పెదముషిడివాడ, కన్నూరు, మంత్రిపాలెం, మడకపాలెం, సాలాపువానిపాలెం తదితర గ్రామాల్లో నూకాంబికా అమ్మవారి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయాల వద్ద మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను గ్రామ పురవీధుల్లో ఊరేగించి అనుపోత్సవాన్ని జరిపారు.

సబ్బవరం: నూకాలమ్మ పండుగను గ్రామ గ్రామాన అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరజాకెట్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం మేళతాళాలు, వివిధ వేషధారణల నడుమ అనుపోత్సవాన్ని జరిపారు. గాలిభీమవరం శివారు జాగారపువానిపాలెంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అమ్మవారిని దర్శించు కున్నారు. ఆయన వెంట పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయ ప్రాంగణంలో నేడు ఉగాది వేడుకలు

అనకాపల్లి కలెక్టరేట్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఆదివారం ఉదయం పట్టణంలోని నూకాంబిక ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. పంచాంగ శ్రవణం, వేదపండితుల ఆశీర్వచనం, ఉగాది పచ్చడి పంపిణీ వంటివి ఏర్పాటు చేశామన్నారు. అధికారులంతా సంప్రదాయ దుస్తులతో హాజరుకావాలని ఆమె కోరారు.

వాడవాడలా ఘనంగా టీడీపీ వ్యవస్థాపక దినోత్సవం

▸ పార్టీ జెండాలను ఎగురవేసి, ఎన్టీఆర్ విగ్రహాలకు నేతల నివాళి


అనకాపల్లిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పీలా, బత్తుల


సబ్బవరంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద గండి బాబ్జీ తదితరుల అంజలి

అనకాపల్లి టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని అనకాపల్లి, కశింకోట, పరవాడ, సబ్బవరం మండలాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లిలోని ఎన్టీఆర్ జంక్షన్‌లో గల ఆయన విగ్రహానికి అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కోరారు. నాయకులు మాదంశెట్టి నీలబాబు, డాక్టర్ కేకేవీఏ నారాయణరావు, సబ్బవరపు గణేశ్, దాడి జగన్ తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీనారాయణనగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద జరిగిన ఈ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు బొడ్డపాటి చినరాజారావు, వేగి దొరబాబు, రేబాక మధుబాబు, కోటిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు. 80వ వార్డులోని చినరామస్వామి కోవెల వద్ద జరిగిన వేడుకల్లో సుంకరమెట్టజంక్షన్ సత్యనారాయణస్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేడ మురళీ, సంతోషిమాత ఆలయం, వేగివీధి, విజయరామరాజుపేట తదితర ప్రాంతాల్లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కొత్తూరు : అనకాపల్లి మండలంలో కొత్తూరు, రామాపురం, సుందరయ్యపేట, కూండ్రం, కుంచంగి, వేట జంగాలపాలెం, వెంకుపాలెం తదితర గ్రామాల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రేఖా రమణమూర్తి, బర్ల నాగరాజు, కోన శ్రీను, మేడిశెట్టి నూకరాజు, గ్యాస్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మపాల: వాడవాడలా టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. తుమ్మపాల, బవులువాడ, దిబ్బపాలెం, మామిడిపాలెం తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు ఆయా నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కశింకోట : మండలంలోని తాళ్లపాలెం, బంగారయ్యపేట, జి.భీమవరం, నర్సింగబిల్లి, సోమవరం, తేగాడ, ఏ.ఎస్.పేట, అచ్చెర్ల తదితర గ్రామాల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆ పార్టీ నాయకులు గొంతిన శ్రీనివాసరావు, డి.సత్తిబాబు, ఉల్లింగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : మండల కేంద్రం సబ్బవరం మూడు రోడ్ల కూడలిలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, పెందుర్తి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జీపార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు పార్టీ సీనియర్ నేతలను సత్కరించారు. జీవీఎంసీ 88వ వార్డు వెదుళ్లనరవలో కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు గండి వంశీదీప్, భరణికాన బాబూరావు, గండి దేముడు, ముత్యాలనాయుడు, బొండా సత్యారావు, కొటాన అప్పారావు, పల్ల తాతారావు, కన్నంనాయుడు, చైతన్య, ఎల్లాజీ, గవర అప్పారావు, సత్యనారాయణ, చైతన్య, రాజుకోటి, ఉరుకూటి శ్రీను, కొరాడ శ్రీను, గడ్డప్ప, పెద్దాడ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరవాడ : మండల వ్యాప్తంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తానాం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు పైలా అప్పారావు, కె.రమేష్, వర్రి వసంతరావు, పైలా జానకీరామ్, గొరుపూటి రాజు, సన్యాసినాయుడు, రొంగలి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ముత్యాలమ్మపాలెంలో జరిగిన వేడుకల్లో మాజీ సర్పంచ్ చింతకాయల ముత్యాలు, నాయకులు అర్జిల్లి రవి, చింతకాయల ముత్యాలరావు, అర్జిల్లి తాతారావు, నాయుడుపాలెంలో కూండ్రపు మధు తదితరులు, జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెంలో పార్టీ వార్డు అధ్యక్షుడు మచ్చా శివకుమార్, నాయకులు కరణం అప్పారావు, కుమార్, ఊడి బాబూరావు, పప్పు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే అన్ని గ్రామాల్లోనూ ఈ వేడుకలు జరిగాయి.

లంకెలపాలెం : పేద వర్గాలకు టీడీపీతోనే న్యాయం జరుగుతుందని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ అన్నారు. ఇక్కడ ఏర్పాటైన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. పార్టీ నాయకులు యర్రా కోటేశ్వరరావు, దాసరి రామారావు, రౌతు మూర్తి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

▸ ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్


ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : సర్వమానవాళి సుఖ సంతోషాలు రంజాన్ ప్రార్థనల ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. స్థానిక కర్రి రమేష్ ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమన్నారు. మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇమామ్, మౌజాన్‌లకు ఆరు నెలల గౌరవ వేతనం విడుదల చేశామన్నారు. ముస్లిం యువత కోసం ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష కోసం, డీఎస్సీ కోచింగ్ కోసం విశాఖపట్నంలో ఏప్రిల్ ఆరో తేదీ నుంచి శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఉపవాస దీక్ష చేసిన ముస్లిం మతపెద్దలు, చిన్నారులు, జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, సుందరపు విజయ్‌కుమార్‌లతో కలిసి కలెక్టర్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అంతకుముందు అంతా ప్రార్థనలు జరిపారు. అనంతరం ఎస్పీ తుహిన్‌సిన్హా, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో వై.సత్యనారాయణరావు, ఆర్డీవో షేక్ ఆయిషా, జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి ఎం సత్యపద్మ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, జామీయా మసీదు అధ్యక్షుడు పీఎస్ఎన్ హుస్సేన్, కార్యదర్శి ఎండీ జిలానీలతో పాటు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

'వరిలో సన్న రకాల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలి'

▸ ఏడీఆర్ డాక్టర్ ముకుందరావు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఆర్ డాక్టర్ సీహెచ్ ముకుందరావు

అనకాపల్లి అగ్రికల్చర్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): వరిలో సన్న రకాలను ప్రోత్సహించే ప్రణాళికను పటిష్ఠంగా అమలు చేయాలని అనకాపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ సీహెచ్ ముకుందరావు సూచించారు. ఇక్కడి ఆర్ఏఆర్ఎస్‌లో శనివారం నిర్వహించిన జిల్లా వ్యవసాయ సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ముతక వరి రకాలకు ప్రత్యామ్నాయంగా రైతులకు మేలైన సన్న రకాలను సూచించాలని, వాటి విస్తీర్ణం పెరిగేలా చూడాలని శాస్త్రవేత్తలను, అధికారులను కోరారు. బెల్లం, చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై పరిశోధనా స్థానంలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రూ.5 లక్షల విలువైన యంత్ర పరికరాలను సబ్బవరంలోని మహిళా సంఘాలకు ఉచితంగా అందజేశామని, విలువ ఆధారిత వస్తువుల తయారీ, మార్కెటింగ్‌లో ఈ కేంద్రం విజయవంతంగా నడుస్తోందని చెప్పారు. చెరకు ప్రధాన శాస్త్రవేత్త డి.ఆదిలక్ష్మి చెరకు, వరిలో కొత్త వంగడాల వివరాలను తెలిపారు. సేద్యశాస్త్ర విభాగం ప్రధాన శాస్త్రవేత్త కె.వి.రమణమూర్తి వరిలో సన్న రకాలు, నువ్వులు, అపరాల రకాలను అధికారులకు వివరించారు.జిల్లా వ్యవసాయ శాఖాధికారి పి.శ్రీధరరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యాన్ని రైతులకు వివరించాలని, ఈ వ్యవసాయ పద్ధతులు అమలుపై ప్రతి నెలా నివేదికలు సమర్పించాలని వ్యవసాయాధికారులను కోరారు. ప్రధాన శాస్త్రవేత్తలు భవాని, పి.వి.కె.జగన్నాథరావు, శ్రీలత, సీహెచ్.రామలక్ష్మి, కుమారి, విశాలాక్షి, ఉమామహేశ్వరరావు, కొండెంపూడి కేవీకే శాస్త్రవేత్తలు రాజ్‌కుమర్, సత్తిబాబు ప్రసంగించారు.

అనకాపల్లి రూరల్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

కొత్తూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి రూరల్ పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శనివారం తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. బొజ్జన్నకొండ దారిలో వాహనాల క్రమబద్ధీకరణకు సిబ్బందిని నియమించాలన్నారు. రూరల్ సీఐ జి.అశోక్‌కుమార్, ఎస్ఐ జి.రవికుమార్, పాల్గొన్నారు.

'క్రబ్స్' అక్రమ లే ఆఫ్ ఎత్తివేయాలని కార్మికుల ఆందోళన

కశింకోట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తేగాడలో గల క్రబ్స్ బయో కెమికల్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కర్మాగారం ప్రకటించిన అక్రమ లే ఆఫ్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ క్రబ్స్ వర్కర్స్ అండ్ స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు కంపెనీ ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ అప్పారావు, బాబూరావు, సీఐటీయూ జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు, ఒ.అప్పారావు, జాజుల శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కశింకోట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలివి. కశింకోట గొల్లపేటలోని దేవరవీధికి చెందిన దేవర అయ్యప్ప (34) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం సాయంత్రం కశింకోట నుంచి బయ్యవరం సమీపంలోని తన పొలానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు.


అరకులో టీడీపీ జెండా ఎగురవేస్తున్న దొన్నుదొర, నాయకులు


కొయ్యూరు: డౌనూరులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు సత్యవతి, తదితరులు



పాడేరులో టీడీపీ జెండాకు వందనం చేస్తున్న జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తదితరులు

ప్రజల పక్షం..టీడీపీ లక్ష్యం

- ఆర్టీసీ విజయనగరం రీజియన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర
- వాడవాడలా పార్టీ ఆవిర్భావ దినోత్సవం
- పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు నివాళి

అరకులోయ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ప్రజల పక్షాన నిలిచేది తెలుగుదేశం పార్టీయేనని ఆర్టీసీ విజయనగరం రీజియన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర అన్నారు. ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం ప్రధాన అంశాలతో పార్టీని ఎన్టీరామారావు స్థాపించారన్నారు. ఈ సందర్భంగా అరకులోయలో ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ పార్కు, నాలుగు రోడ్ల జంక్షన్ల వద్ద పార్టీ జెండాలను నాయకులతో కలిసి దొన్నుదొర ఆవిష్కరించారు. పార్కులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ పార్కు నుంచి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా దొన్నుదొర మాట్లాడుతూ తెలుగోడి ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో వినిపించిన మహానేత ఎన్టీరామారావు అని అన్నారు. ప్రజారంజక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, పార్టీ ప్రధాన కార్యదర్శి లకోయ్ మహదేవ్, టీడీపీ నాయకులు ఎస్‌కె. రహ్మాన్, వనాది, గొల్లోరి సుబ్బారావు, బూర్జలక్ష్మి, బొరిబొరి లక్ష్మి, ఎల్‌బీ.కళావతి, ద్రౌపతి, చందూ విజయనిర్మల, పలువురు నేతలు పాల్గొన్నారు.

కొయ్యూరు మండలంలో..

కొయ్యూరు:బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ ఒక్కరు నడవాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎంవీవీ ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలో రొంగలి కొత్తూరులో సీనియర్ కార్యకర్త, ఏఎంసీ మాజీ డైరక్టరు ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసీపీ నుం చి టీడీపీలో చేరిన సుమారు 50 కుటుంబాలకు ప్రసాద్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కంఠారం గ్రా మంలో జడ్పీటీసీ సభ్యుడు శ్రీరామమూర్తి జెండా ఆవిష్కరించి కార్యకర్తలకు స్వీట్స్ పంపిణీ చేశారు. కొయ్యూరులో ఆ పార్టీ మండల కార్యదర్శి తోట దొరబాబు. సర్పంచ్ బాలరాజు పార్టీ జెండాను ఆవిష్కరించారు. డౌనూరులో తెలుగు మహిళ అధ్యక్షురాలు పార్టీ జెండా ఆవిష్కరించారు అ నంతరం స్థానిక పీహెచ్‌సీలో కార్యకర్తలతోకలసి రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. కొండగోకిరిలో బూత్ ఇన్‌చార్జి ఏలూరు రత్నం పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్సు పంపిణీ చేశారు. రాజేంద్రపాలెంలో సర్పంచ్ సింహాచలం సీనియర్ మహిళ కార్యకర్తలను సన్మానించారు. మఠం భీమవరంలో ఈ వేడుకలు నిర్వహించారు. నల్లగొండలో యూనిట్ ఇన్‌చార్జి లోతా సింహాచలం ఆధ్వర్యంలో ఆ విర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాలోకల పాడేరు నియోజకవర్గ మహిళ కార్యదర్శి రాజేశ్వరి మండల అధ్యక్షుడు గొలుసింగి సత్యనారాయణ, ఎస్టీ సెల్ కార్యదర్శి రామ్మూర్తి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ లోత వీర్రాజు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు సన్యాసిరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పుల్లయ్య, నేతలు వై. వరహాలబాబు, మేడిబోయిన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.


పాతపాడేరులో టీడీపీ జెండా ఆవిష్కరిస్తున్న టూరిజం డైరెక్టర్ రమేశ్‌నాయుడు

అనంతగిరిలో..

అనంతగిరి: మండల కేంద్రంలోని టీడీపీ మండల పా ర్టీ అధ్యక్షుడు బుజ్జిబాబు ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.. మాజీ రాష్ట్ర మాజీ ఎస్టీకమిషన్ సభ్యుడు సివేరి అబ్రహంతో పాటుగా నాయకులు జెండాను ఎగరవేశారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనంద్, కె.అప్పారావు, జోగులు, రంజిత్, శ్యామ్, జె.అప్పారావు, జగన్, రవీంద్ర, రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

సీలేరులో..

సీలేరు: సీలేరు మార్కెట్ సెంటర్‌లో ఆ పార్టీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ టీడీపీ కో ఆర్డినేటర్ చిటికెల రాము, నాయకులు బొర్రా కృష్ణ, , కె సన్యాశిరావు, కూటమి నాయకులు రాము (జనసేన), కిముడు ముంది(బీజేపీ) పాల్గొన్నారు.

జి. మాడుగలలో..

జి.మాడుగుల: స్థానిక టీడీపీ కార్యాలయంలో నాయకులు చిట్టిబాబు, కొండలరావు, కల్యాణం , బీరం పంచాయతీ అనర్భలో నాయకులు కొరారి బొంజుబాబు, సర్పంచ్ మాదుల రత్నకుమారి ఆధ్వర్యంలో జెండను అవిష్కరించి టీడీపీ వ్యవస్థపకుడు దివంగత నేత ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీంబాబు, నాగబ్బాయి, రెడ్డిబాబు, రెహ్మాన్, నారాయణరాజు, గంతందొర, రామకృష్ణ, మత్స్యరాజు, దేముళ్లు నాయుడు పాల్గొన్నారు.

చింతపల్లిలో..

చింతపల్లి: గిరిజన ప్రాంతంలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భవదినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. నాయకులు చల్లంగి లక్ష్మణరావు, పెదిరెడ్ల బేతాళుడు, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు దూరి రామకృష్ణ, కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

జీకేవీధిలో..

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షుడు ముక్కలి రమేశ్, పెదవలసలో వైస్ ఎంపీపీ సప్పగెడ్డ ఆనంద్, దేవరాపల్లిలో సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు పార్టీ జెండాను ఎగురవేశారు. ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యులు గంటా నళిని కృష్ణ, మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, కంకిపాటి గిరిబాబు, రీమల పాల్, కృష్ణమూర్తి, కొరుప్రోలు, మొట్టడం రాంబాబు, మహేశ్ పాల్గొన్నారు.

పెదబయలులో..

పెదబయలు:మండల కేంద్రంలో తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు సీకరి సుకుమారి ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ వేడుకలు జరిగాయి. పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారకరామారావు (ఎన్‌టీఆర్) చిత్రపటానికి నివాళులర్పించాఱ. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొండా వరహాలమ్మ,నాయకుడు నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొండయ్య, ఎంపీటీసీ సభ్యుల ఫోరం అధ్యక్షుడు బొంజుబాబు, త్రినాథ్, చిన్ని, మహేశ్వరి, భూషణం, రవి, రాజారావు, భాస్కర్‌రావు, బాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టులో..

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో ఎన్టీ రామారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కె.బలరాం, నాయకులు జి.రామ్మూర్తి, ఎస్.బాబూజీ, కె.జగన్నాథ్, సన్యాసమ్మ, సర్పంచులు వి.లక్ష్మణ్, కె.శివశంకర్, దన్నా, మాజీ సర్పంచులు వి.రామస్వామి, ఎం.ముకుంద పడాల్, నాయకులు ఎన్.శంకరావు, ఆర్.కొండలరావు. ఎం.చిన్నిబాబు, బి.రామారావు, జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో..

డుంబ్రిగుడ: మండల కేం ద్రంలో టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్బారావు, అరకు పార్లమెంటరీ పార్టీ కోశాధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దన్నేరావు, టీఎస్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ సర్పంచ్‌లు సుబ్బారావు, వెంకటరావు, పోత్తి, చినగెన్ను, బోంజుబాబు, దన్నేరావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


చింతపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు




డుంబ్రిగుడలో ..


అనంగిరిలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


సీలేరులో..


పెదబయలులో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి..


జి.కె. వీధిలో..


ముంచంగిపుట్టులో..

ఐదు సచివాలయాల్లో పెన్షన్ల పంపిణీపై ఏఐ ప్రయోగం: కలెక్టర్

పాడేరు, మార్చి 29(ఆంధ్రజ్యోతి): పెన్షన్ల పంపిణీని మరింత పారదర్శకంగా చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పైలట్‌గా జిల్లాలో ఐదు గ్రామ సచివాలయాల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) ప్రయోగిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో చింతూరు మండలం ఏజీ.కోడూరు, ఏటపాక మండలం విసాపురం, వీఆర్.పురం మండలం ములకనాపల్లి, కూనవరం మండలం జగ్గవరం, రంపచోడవరం మండలంలో రంపచోడవరం-2 సచివాలయాల్లోని పెన్షన్ల పంపిణీలో ఏఐ సాంకేతిక వినియోగిస్తారన్నారు. దీంతో లబ్ధిదారునికి పెన్షన్ సొమ్ము పంపిణీ చేసిన వెంటనే వాయిస్‌తో కూడిన సమాచారం వస్తుందన్నారు. అలాగే ఏప్రిల్ ఒకటో తేదీన జిల్లాలో పెన్షన్ పంపిణీ ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలని, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదని కలెక్టర్ దినేశ్‌కుమార్ అధికారులను ఆదేశించారు.

బాధిత కుటుంబానికి సాయం

కొయ్యూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల కిందట ఈదురు గాలులకు జీలుగుచెట్టు పడి నష్టపోయిన వలసంపేటకు చెందిన చదల శాంతమ్మ కుటుంబానికి ధార్మిక సేవ సంస్థల ప్రతినిధి డీవీడీ ప్రసాద్ రూ. 6500 నగదు అందచేశారు. గ్రామస్థులు విరాళాలు సేకరించి రూ. 2 వేలతో పాటు 50 కేజీల బియ్యం, నిత్యావసరాలు అందచేశారు. కుమార్తె ప్రసవానికి తీసుకువచ్చిన సమయంలో శాంతమ్మ ఇంటిపై చెట్టు కూలి ధ్వంసం కావడంతో ని లువ నీడ లేకుండా పోయి నిరాశ్రురాయులయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు దుచ్చరి చిట్టిబాబు, లోత భీమరాజు, పొత్తూరు దేముడు, సద్దా రమణ కోరారు.

అంగరంగ వైభవంగా ధారాలమ్మ ఉత్సవం

సీలేరు, మార్చి 29 , (ఆంధ్రజ్యోతి): ధారకొండ ఘాట్ రోడ్డులో గిరిజనుల ఆరాధ్య దైవమైన ధారాలమ్మ ప్రధాన పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు.దేవాదాయ శాఖ ఆలయ ఈవో సాంబశివరావు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని గజమాలలు, నిమ్మకాయల దండలతో అలంకరించారు. టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో ధారాలమ్మ ఉత్సవ కమిటీ శెట్టి చిన్నబ్బాయి దంపతుల ఆర్థిక సహాయంతో అమ్మవారికి ప ట్టు వస్త్రాలను, పసుపు, కుంకుమ అందజేశారు. అర్చకులు అమ్మవారికి పూజ పట్టు వస్త్రాలను అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.ఈపండగకు జిల్లా నుంచే కాకుండా ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల నుంచి ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల వరకు భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించి అనంతరం అమ్మవారికి నైవేద్యం సమ ర్పించి ఆలయ తలుపులను మూసి వేశారు. మళ్లీ ఆదివారం ఉదయం తెరిచి యథావిధిగా భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తామని ఆలయ ఈవో తెలిపారు. టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వర ధారాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సాంబశివరావు , ఉత్సవ కమిటీ, స్థానిక టీడీపీ నాయకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అన్నదానం నిమిత్తం ఇటీవల గిడ్డి ఈశ్వరి ప్రకటించిన రూ. 50 వేల విరాళంను ఈవోకు అందజేశారు.


అలంకరణలో ధారాలమ్మ

సీలేరు: సీలేరులో శనివారం కొత్త అమావాస్య సందర్భంగా నూకాలమ్మ పండగను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జలవిద్యుత్ కేంద్రం సమీపాన స్థానిక సీపీహెచ్ క్యాంప్‌లోని నూకాలమ్మ అమ్మవారి ఆలయాల్లో ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవార్లను పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సీలేరు, పరిసర గ్రామాల నుంచి భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర సారెలను సమర్పించి మొక్కుల తీర్చారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.


అన్నదానం కోసం విరాళం అందజేస్తున్న గిడ్డి ఈశ్వరి

అనంతగిరిలో...

అనంతగిరి: మండల కేం ద్రంలో నూకాంబిక అమ్మవారి పండగను భక్తులు ఘనంగా నిర్వహించారు. భక్తులు గుడి వద్దకు చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.. సాయింత్రం గ్రామ పుర వీధుల్లో భక్తులు ఘటాలతో ఊరేగించారు. ఘటాలకు దారిపొడవుగా భక్తులు ఆహ్వానం పలికారు.


అనంతగిరిలో పురవీధుల్లో ఘటాలతో వెళ్తున్న భక్తులు

సంపద కేంద్రాల్లో వర్మీ కంపోస్టు ఉత్పత్తి: డీఎల్‌పీవో


వర్మీకంపోస్టు తయారీపై శిక్షణ ఇస్తున్న డీఎల్‌పీవో పీఎస్ కుమార్

చింతపల్లి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ పరిధిలోని సంపద కేంద్రాల్లో (సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్) వర్మీకంపోస్టు ఉత్పత్తి చేయాలని పాడేరు డీఎల్‌పీవో పీఎస్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ కేంద్రంలో కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులకు తడి, పొడి చెత్తను సేకరించి సంపద తయారీ విధానంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. డీఎల్‌పీవో మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర 2047సాధన లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. పారిశుధ్య కార్మికులు గృహాల నుంచి నేరుగా తడి, పొడి చెత్తను సేకరించి సంపద కేంద్రాలకు తరలించారు. వీటి ద్వారా వర్మీకంపోస్టు, కంపోస్టు ఎరువు తయారు చేయాలన్నారు. వీటి తయారీపై పారిశుధ్యకార్మికులకు సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. ప్లాస్టిక్ వర్థాలను రీసైకిలింగ్‌కు పంపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాస్‌రావు, సర్పంచ్ పుష్పలత, ఇన్‌చార్జి ఈవోఆర్‌డీ శ్రీధర్ పాల్గొన్నారు.

53 పశువుల నీటి తొట్టెల నిర్మాణం


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ లాలం సీతయ్య

చింతపల్లి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): క్లస్టర్ పరిధిలో 53 పశువుల నీటి తొట్టెలు మంజూరయ్యాయని ఉపాధి హామీ పథకం ఏపీడీ లాలం సీతయ్య అన్నారు. శనివారం మండల పరిషత్ సమావేశమందిరంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర స్థాయి ఉద్యోగులతో ఏపీడీ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం నీటి తొట్టెలు నిర్మిస్తున్నట్టు చెప్పారు. కొయ్యూరుకి 21, జీకేవీధి 20, చింతపల్లికి 12 పశువుల నీటి తొట్టెలు మంజూరయ్యాయన్నారు. ఒక్కో దాని నిర్మాణానికి రూ.33వేలు కేటాయించినట్టు చెప్పారు. ఏప్రిల్ ఒకటో తేదీన వీటికి శంకుస్థాపన చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఏపీవో రాజు, ఈసీ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

సారా తయారీ, విక్రయాలకు దూరంగా ఉండాలి: సీఐ



పెదవలసలో ప్రచారం నిర్వహిస్తున్న ఎస్సై సీఐ కూర్మారావు

చింతపల్లి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): గిరిజనులు సారా తయారీ, విక్రయాలకు దూరంగా ఉండాలని స్థానిక ఎక్సైజ్ సీఐ జె.కూర్మారావు అన్నారు. శనివారం జీకేవీధి, చింతపల్లి మండలాల పరిధిలోని అసరాడ, లోతుగెడ్డ, తాజంగి, లంబసింగి, రంపుల, పెదవలస గ్రామాల్లో నవోదయం 2.0 ప్రచారరథంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ సారా తయారీ, విక్రయాలు చట్టరీత్యా నేరమన్నారు. సారా సేవించడంతో ఆరోగ్యం క్షీణించి మృతి చెందేప్రమాదం ఉందన్నారు. ఎక్కడైనా సారా తయారీ, విక్రయాలు జరిగితే 14405 టోల్ ఫ్రీ నంబరుకి కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై ఆర్‌డీ నాయుడు, ఎస్సై వెంకటేశ్వరావు, కానిస్టేబుళ్లు జి. చంద్రరావు, రవితేజ పాల్గొన్నారు.

రైతులకు రిజిస్ట్రేషన్లు తప్పనిసరి: ఏవో

చింతపల్లి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలు పొందేందుకు ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం లంబసింగి, రాజుబంధ, అసరాడ, భీమనాపల్లి గ్రామాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిరాయితీ భూములు కలిగిన రైతులంతా వ్యవసాయ, ఉద్యాన సహాయకులు వద్ద వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వీరికే పంటల బీమా, రాయితీపై యంత్రాలు, ఎరువులు, పురుగు మందులు, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలు అందుతాయన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు కైలాష్‌పతి, వీఆర్‌ఏ కల్యాణ్ పాల్గొన్నారు.

ప్రతి సంతలో రెండు కొనుగోలు కేంద్రాలు

- ఏప్రిల్ నుంచి చింతపండు కొనుగోలు జీసీసీ పాడేరు డీఎం సింహాచలం
- 'ఆంధ్రజ్యోతి' ఎఫెక్ట్....

పాడేరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో గిరిజన రైతుల నుంచి చింతపండును కొనుగోలు చేసేందుకు ప్రతీ వారపు సంతలో రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని గిరిజన సహకార సంస్థ పాడేరు డివిజనల్ మేనేజర్ డి.సింహాచలం తెలిపారు. మన్యంలో చింతపండు రైతుల సమస్యలపై శనివారం 'ఆంధ్రజ్యోతి'లో 'గిరి రైతులకు తప్పని చింత' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ప్రస్తుతం సీజన్ ప్రారంభంలో ఉందని, ఏప్రిల్ నుంచి చింతపండు ముమ్మరంగా వస్తుందన్నారు. ఈక్రమంలో ప్రతి వారపు సంతలో రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతుల నుంచి చింతపండును కొనుగోలు చేస్తామన్నారు. ఇప్పటికే కిలో రూ.36 చొప్పున మద్దతు ధర ప్రకటించామని, జీసీసీ కొనుగోలు చేసే సరకులు పక్కాగా తూకం వేయడంతోపాటు చెల్లింపులు జరుపుతామన్నారు. అలాగే చింతపండు ధరను సైతం మరింత పెంచాలని ఉన్నతాధికారులను కోరుతామని డీఎం సింహాచలం పేర్కొన్నారు.


ఆంధ్రజ్యోతి 3

గిరి రైతులకు తప్పని చింత!

'ఆంధ్రజ్యోతి' కథనం క్లిప్పింగ్

ఘనంగా రాసకొండ బాలచెల్లమ్మ జాతర


అమ్మవారి ఆవిర్భావ స్థలంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

జి.మాడుగుల : జి.మాడుగుల- పెదబయలు మండలాల సరిహద్దు పోతులగరువు గ్రామంలో రాసకొండ బాలచెల్లమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను అమ్మవారి కొలువైన కొండ గుహలో శనివారం ప్రత్యేక పూజలు చేపట్టారు. మద్దిగరువు నుంచి అమ్మవారి ఘటాలను భారీ ఊ రేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

తాగునీటి బోరు ప్రారంభం

పెదబయలు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతగుంట పంచాయితీలోనిగల ఎగువ (శంకుదేవుడు) వీధిలో మండల పరిషత్ నిధులతో తవ్వించిన చేతి బోరును శనివారం స్థానిక సర్పంచ్ పలాసి మాధవరావు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో సైట్ ఇంజనీర్ మత్స్యలింగం, వైస్ సర్పంచ్ బొండా గంగాధరం, సింహచలం,ప్రసాద్, హరి, మల్లికార్జున్,మత్స్యరాజు,పాపారావు తదితరులు పాల్గొన్నారు.


చోడవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన టీడీపీ నాయకులు


కృష్ణాదేవిపేటలోని ఏఎల్‌పురంలో శ్రద్ధాంజలి ఘటిస్తున్న టీడీపీ నాయకులు


మాడుగులలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు

వాడవాడలా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల పరిధిలోని వాడవాడలా పార్టీ జెండాను నాయకులు, కార్యకర్తలు ఎగురవేశారు. అలాగే ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చోడవరం/రావికమతం/రోలుగుంట/బుచ్చెయ్యపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): చోడవరంలోని అన్ని పంచాయతీల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, మాజీ ఎంపీపీ పెదబాబు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు మత్స్యరాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు డి.వెంకట అప్పారావు, నాయకులు సకురు కోటేశ్వరరావు, ఎస్.శ్రీనివాసరావు, జి.సురేశ్, ఎలకా మల్లిబాబు, టి.శ్రీను, ఈర్లె శ్రీను, గొర్లె కృష్ణవేణి పాల్గొన్నారు. బెన్నవోలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌరీశంకరరావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

రావికమతం మండల కేంద్రంలో టీడీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి జెండాను ఆవిష్కరించారు. కొత్తకోటలో పార్టీ నేత ఉగ్గిన శ్రీను, రావికమతంలో ఉప సర్పంచ్ గంజి మోదునాయుడు, గుమ్మాళ్లపాడులో కాళింగ తాతలు, గుడ్డిపలో మజ్జి కొండయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు.

రోలుగుంట మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు జి.చంద్రమౌళి, ఎంపీటీసీ సభ్యుడు సుర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. నాయకులు పోతల శ్రీనివాసరావు, పెద్ది నాయుడు, రొంగలి రమణ, పి.చంద్ర పాల్గొన్నారు. బుచ్చెయ్యపేట మండలంలో జరిగిన వేడుకల్లో పార్టీ మండల అధ్యక్షుడు జి.కోటేశ్వరరావు, ఎంపీపీ డి.నాగేశ్వరిదేవి, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, వడ్డాది అధ్యక్షుడు నరేశ్, మాజీ సర్పంచ్ డి.అప్పలనాయుడు పార్టీ జెండా ఆవిష్కరించారు.

నర్సీపట్నం నియోజకవర్గంలో...

నర్సీపట్నం/గొలుగొండ/కృష్ణాదేవిపేట/మాకవరపాలెం/నాతవరం: నర్సీపట్నం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గొలుగొండ మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించారు. నాయకులు పి.రమేశ్, సిహెచ్.సాంబమూర్తి, సుర్ల బాబ్జి, కె.కొండలరావు, కె.రవివర్మ, కె.రాంబాబు, బి.కొండలరావు, కె.రామన్న పాల్గొన్నారు. అలాగేకృష్ణాదేవిపేట పరిధిలో జరిగిన కార్యక్రమాల్లో జడ్పీటీసీ మాజీ సభ్యుడు చిటికెల తారకవేణుగోపాల్, సర్పంచ్ ఎ.గోపాలకృష్ణ, బొడ్డు జమీలు, చిట్టిబాబు, పి.నారాయణమూర్తి, ఎల్.రమేశ్ ఎ.ప్రభాకర్ పాల్గొన్నారు. నాతవరంలోని పలు గ్రామాల్లో సిహెచ్.ప్రశాంత్, నానాజీ, ఎన్.వెంకటరమణ, సుర్ల వెంకటరమణ, గాది జమీలు, కె.చంటబ్బాయి జెండా ఎగురవేశారు.

మాడుగుల నియోజకవర్గంలో...

మాడుగుల/మాడుగుల రూరల్/దేవరాపల్లి/చీడికాడ/కె.కోటపాడు: పేద ప్రజల కష్టాలు తీర్చేందుకే టీడీపీ ఆవిర్భవించిందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. మాడుగుల బస్టాండ్ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, నాయకులు పి.అప్పలరాజు, ఎ.జగ్గారావు, ఉండూరు దేముడు, రంజిత్‌వర్మ, సత్యవతి, ఎల్.కాశిబాబు, పి.రమేశ్, బి.శ్రీనివాసరావు, ఆర్.జోగినాయుడు, కె.సంతోశ్, ఎల్లపు రాము, శివ, రమేశ్, వెంకట్రావు, మురళీ పాల్గొన్నారు.

దేవరాపల్లి మండల అధ్యక్షుడు సిహెచ్.సూర్యనారాయణ, నాయకులు కె.బాబూరావు, కరుణాకరరావు, గొర్లె దేముళ్లు జెండా ఎగుర వేశారు. నాగయ్యపేటలో సర్పంచ్ కర్రి పుష్ప, కాశీపురంలో సర్పంచ్ ఎ.వరలక్ష్మి, ఎన్.గజపతినగరంలో పాచిలకృష్ణ, తామరబ్బలో శెట్టి మంగరాజు పాల్గొన్నారు. చీడికాడ మండలంలోని జరిగిన కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ కె.కళావతి, సర్పంచ్ ఎస్.లక్ష్మి, నాయకులు పి.చిన్నంనాయుడు, బి.దయాకర్, ఎస్వీఎస్.నాయుడు, ఎస్.శ్రీరామ్మూర్తి, జి.వరహామూర్తి పాల్గొన్నారు. కె.కోటపాడు మండల అధ్యక్షుడు రొంగలి మహేశ్ టీడీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు డి.నరసింహమూర్తి, జె.రాము, ఎస్.రామునాయుడు, బి.నరసింహనాయుడు, కె.సూర్యనారాయణ, వి.శ్రీను, బుల్లిదొర, బి.ప్రసాద్, మల్లేశ్వరరావు, అవతారం పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉద్యోగాలు: ఎమ్మెల్యే బండారు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

కె.కోటపాడు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ఉద్యోగావకాశాలు ఉంటాయని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చెప్పారు. స్థానిక అయ్యన్న విద్యా సంస్థల ప్రాంగణంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ శనివారం ఏర్పాటు చేసిన జాబ్‌మేళాను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నిరుద్యోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. ఇప్పటికే అనేక కంపెనీల్లో ప్రతిభ గల నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించారన్నారు. ఉద్యోగాలు రాని వారు నిరుత్సాహ పడవద్దని, వారందరికీ పలు రంగాల్లో మరింత నైపుణ్యత సాధించేలా శిక్షణ ఇచ్చి అవకాశాలు కల్పిస్తారని ఆయన చెప్పారు. కాగా ఈ జాబ్‌మేళాలో 18 కంపెనీలు పాల్గొనగా మొత్తం 425 మంది హాజరయ్యారు. వీరిలో 172 మంది ఉద్యోగ అర్హత సాధించారు. వారికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు పి.సత్యవతి, కె.కోటపాడు మండల టీడీపీ అధ్యక్షుడు రొంగలి మహేశ్, మాజీ సర్పంచ్ డోకల లక్ష్మీనరసింహమూర్తి, ఎంపీడీవో సాంబశివరావు, ఇన్‌చార్జి తహసీల్దార్ రమేశ్‌బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గోవిందరావు, అయ్యన్న విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఖాశీం పాల్గొన్నారు.

పంచాయతీ దుకాణాల వేలంపాట వాయిదా

కార్యదర్శి, పాలకవర్గం మోసం చేసినట్టు పోలీసులకు ఫిర్యాదు

మాడుగుల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పంచాయతీ దుకాణాల వేలం పాట రెండో రోజు శనివారం కూడా వాయిదా పడింది. పాలకవర్గం తీర్మానం మేరకు వేలంపాట వాయిదా వేసినట్టు నోటీసు అంటించి కార్యదర్శి వెళ్లిపోయారు. డిపాజిట్ సొమ్ము తిరిగి ఇవ్వకపోవడంపై డిపాజిట్‌దారులు ఆందోళన బాటపట్టి పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించారు. పంచాయతీ కార్యదర్శి, పాలవర్గానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టెండర్ ప్రకటనపై అవగాహన లేకుండా తీర్మానం చేసిన పాలకవర్గాన్ని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సబ్జెక్టులపై అవగాహన అవసరం

చోడవరం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మ్యాథమెటికల్, ఎకనమిక్స్ సబ్జెక్టులపై అవగాహన అవసరమని గాయత్రీ విద్యా పరిషత్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.సన్యాసిరావు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ సబ్జెక్టులపై అవగాహన పెంచుకుంటే ఉన్నత స్థానాలకు వెళ్లే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఐ.వి.సత్యవతి, ఎకనమిక్స్ హెచ్‌వోడీ రాధాకృష్ణ, ఎన్ఎస్ఎస్ పీవోలు మాల్యాద్రి, బి.పిచ్చమ్మ, లక్ష్మీమంగమ్మ పాల్గొన్నారు.

అబ్బుకు ఆల్ ఇండియా కోచ్ సర్టిఫికెట్

నర్సీపట్నం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): నర్సీపట్నం ప్రాంతానికి చెందిన శాప్ కోచ్ అబ్బు ఆల్ ఇండియా కోచ్ రిఫ్రెస్ కోర్సులో సర్టిఫికెట్ సాధించారు. స్పోర్ట్స్ అథారటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పంజాబ్‌లోని పాటియాలో వారం రోజుల పాటు ఆల్ ఇండియా కోచ్ రిఫ్రెస్ కోర్సు నిర్వహించారు. వివిధ రాష్ట్రా నుంచి 26 మంది పాల్గొనగా నర్సీపట్నానికి చెందిన అబ్బు సర్టిఫికెట్ సాధించారు. నింజాస్ అకాడమీ డైరెక్టర్ వి.నారాయణరావు, కోచ్ యర్రా షేక్ అబ్బును అభినందించారు.

విద్యాలయ పరిసరాల్లో మద్యం దుకాణం వద్దు

బుచ్చెయ్యపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): విద్యాలయ పరిసరాల్లో మద్యం దుకాణం పెట్టొద్దని డిమాండ్ చేస్తూ విజయరామరాజుపేట అంబేడ్కర్ యువజన సంఘం, డ్వాక్రా మహిళా సంఘాలు నిరసన తెలిపాయి. స్కూల్, అంగన్‌వాడీ పరిసర ప్రాంతాల్లో మద్యం దుకాణం పెట్టవద్దని, పిల్లల మనోభావాలను దెబ్బతీయవద్దని ఎక్సైజ్ సీఐ, ఎస్ఐలకు వినతిపత్రం అందజేశారు. అలాగే మెయిన్ రోడ్డు కావడంతో తరచూ మహిళలు సంచరిస్తుంటారని, మందుబాబులు హడావిడి చేస్తుంటే మహిళలు, పిల్లలకు ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు.

నర్సీపట్నంలో డిస్టెన్స్ ప్రాక్టికల్స్ పరీక్షా కేంద్రం

నర్సీపట్నం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): బీఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ దూర విద్య చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రీజనల్ డిస్టెన్స్ ప్రాక్టిక్స్ ఎగ్జామినేషన్ సెంటర్ మంజూరైంది. బీఎస్సీ డిస్టెన్స్ ప్రాక్టికల్స్ ఏప్రిల్ రెండో వారంలో జరగనున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాలో డిస్టెన్స్ ప్రాక్టికల్స్ ఆంధ్రా యూనివర్సిటీలో జరుగుతుంటాయి. ఆంధ్రా యూనివర్సిటీ దూరమవుతుందన్న ఉద్దేశంతో దూర విద్యార్థుల సౌలభ్యం కోసం తొలిసారి నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రీజనల్ ప్రాక్టిక్స్ ఎగ్జామినేషన్ సెంటర్ మంజూరు చేశారు. దీనికోసం కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.రాజు ఏర్పాట్లు చేస్తున్నారు.

రైవాడలో గిరి నాగు హల్‌చల్

దేవరాపల్లి, మార్చి 29 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని రైవాడ గ్రామ సమీపంలో శనివారం గిరి నాగు హల్‌చల్ చేసింది. గ్రామస్థులు చోడవరం రేంజర్ రవివర్మకు సమాచారం ఇవ్వడంతో స్నేక్ క్యాచర్ కృష్ణ, అటవీ శాఖ సిబ్బంది వచ్చి పట్టుకున్నారు. అనంతరం గిరి నాగును అడవుల్లో విడిచిపెట్టారు. ఇది 11 అడుగులు పొడవు, తొమ్మిది కిలోల బరువు ఉంటుందని స్నేక్ క్యాచర్ క్రిష్ణ తెలిపారు.


గిరి నాగును పట్టుకున్న క్యాచర్

మొక్కలను ఎందుకు సంరక్షించలేదు

డ్వామా పీడీ పూర్ణిమాదేవి


ఫీల్డ్ అసిస్టెంట్‌లను ప్రశ్నిస్తున్న పీడీ పూర్ణిమాదేవి

బుచ్చెయ్యపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పనుల్లో భాగంగా గ్రామాల్లో మొక్కలను ఎందుకు సంరక్షించలేదని డ్వామా పీడీ పూర్ణిమాదేవి ఫీల్డ్ అసిస్టెంట్‌లను ప్రశ్నించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీలపై శనవారం ప్రజావేదిక నిర్వహించారు. మస్తర్‌షీట్లలో దిద్దుబాట్లు, సంతకాలు లేనట్టు గుర్తించి ఫీల్డ్ అసిస్టెంట్‌లకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీలకు తగిన వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని, మూడు నెలల్లో 75 శాతం పనిదినాలు పూర్తిచేయాలని ఆదేశించారు. తప్పుచేస్తే ఎవ్వరినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు మాట్లాడుతూ మండలంలో ప్రొటోకాల్ పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహ్వాన పత్రంలో జడ్పీ చైర్మన్ పేరు లేకపోవడం ప్రొటోకాల్‌కు అధికారులు తూట్లు పొడిచినట్లయిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగేశ్వరిదేవి, ఉపాధి పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బూరె బాబూరావు, ఏపీడీ బి.శ్రీనివాసరావు, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ నిర్మలదేవి, ఎస్ఆర్‌పి డి.రాజేంద్ర, ఎంపీడీవో విజయలక్ష్మి, పూర్వపు ఏపీవో మురళీకృష్ణ, ఏపీవో వరహాలుబాబు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌పై విచారణకు ఇన్‌చార్జి మంత్రి హామీ


ఇన్‌చార్జి మంత్రి రవీంద్రతో మాట్లాడుతున్న రాజు

చోడవరం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రోలుగుంట మండలంలో అక్రమ మైనింగ్‌పై విచారణకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారని నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు తెలిపారు. జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రిని శనివారం కలిసి సమస్య వివరించినట్టు చెప్పారు. మైనింగ్ వల్ల ధ్వంసమవుతున్న రహదారులు, ప్రకృతి వనరులు చెరువుల నాశనానికి కారకులైన వారిపై చర్యలు చేపట్టాలని కోరామన్నారు. దీనిపై స్పందించిన మంత్రి కూటమి ప్రభుత్వంలో మైనింగ్ అక్రమాలకు తావులేదని, పూర్తి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని రాజు వివరించారు.

పౌర హక్కులను అందరూ తెలుసుకోవాలి


జీలుగులోవలో గిరిజనులతో మాట్లాడుతున్న తహసీల్దార్

రావికమతం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పౌర హక్కుల గురించి అందరూ తెలుసుకోవాలని తహసీల్దార్ బి.వెంకటరమణ అన్నారు. చీమలపాడు శివారు కొండ శిఖర గిరిజన గ్రామం జీలుగులోవలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షత, అంటరానితనానికి గురైతే తనకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రతీ పౌరునికి భావ స్వేచ్ఛ రాజ్యాంగం ద్వారా సంక్రమించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సతీశ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సేవకు ఎప్పుడూ గుర్తింపు


వైద్య సిబ్బంది, కార్యదర్శులను సత్కరిస్తున్న దృశ్యం

చీడికాడ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎంపీపీ కురచా జయమ్మ అన్నారు. పెదగోగాడ పీహెచ్‌సీ పరిధిలోని పెదగోగాడ, అడవిల అగ్రహారం గ్రామాల్లో ఒక్క టీబీ కేసు కూడా నమోదు కాకుండా ప్రజలకు అవగాహన కల్పించడంతో తగిన సేవలు అందించడం వల్ల వ్యాధి రహిత గ్రామాలుగా ప్రభుత్వం ఎంపిక చేసిందని, దీనికి వైద్య సిబ్బంది, కార్యదర్శులే కారణమని చెప్పారు. ఈ మేరకు శనివారం వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.హేమసుందర్రావు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో వైభవంగా కొత్త అమావాస్య వేడుకలు


జిల్లేడిపూడి అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

నాతవరం/రావికమతం/కృష్ణాదేవిపేట/మాడుగుల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో కొత్త అమావాస్య వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. నాతవరం నూకాంబికా ఆలయానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే జిల్లేడిపూడి ఆలయానికి అనకాపల్లి, కాకినాడ జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చారు. అలాగే రావికమతం మండలంలోని మత్స్యపురం, కేబీపీ అగ్రహారం, గుడ్డిప, మేడివాడ, కొత్తకోట, జెడ్.కొత్తపట్నం, పోర్లుపాలెం, మరుపాక గ్రామాల్లో నూకాంబిక అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. భక్తులు చన్నీటి స్నానాలు ఆచరించి తడి దుస్తులతో నిప్పులగుండంపై నడిచి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పలు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. గొలుగొండ మండలంలోని లింగంపేట నూకాలమ్మ పండుగ శనివారం ప్రారంభమైంది. గొలుగొండ, కొయ్యూరు, నర్సీపట్నం తదితర మండలాలకు చెందిన వందలాది మంది భక్తులు ఆలయం వద్ద బారులుతీసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పసువు, కుంకుమ, చీరలు, కొబ్బరికాయలతో నైవేద్యం సమర్పించి తలనీలాలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా టెంట్‌లు, మంచినీరు తదితర సాకర్యాలను ఆలయ కమిటీ ప్రతినిధులు కల్పించారు. కృష్ణాదేవిపేట ఎస్ఐ వై.తారకేశ్వరావు ఆధ్వర్యంలో సిబ్బందితో ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టారు. మాడుగుల మండల కేంద్రంలోని నూకాలమ్మ కాలనీలో అమ్మవారి పండుగ శనివారం ఘనంగా జరిగింది. వేకువజామునుంచి ఆలయంలో ప్రధాన అర్చకులతో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు, ముడుపులు చెల్లించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని క్యూలో నిరీక్షించారు. సాయంత్రం నూకాలమ్మ అమ్మవారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఉత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద విద్యుత్ అలంకరణ చేశారు. అలాగే ఎడ్ల పరుగు పోటీలను నిర్వహించి విజేతలకు నగదు బహుమతులను అందించారు.





డ్రా తీసిన కూపన్లు చూపుతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, 'ఐకానిక' మార్కెటింగ్ హెడ్ అవినాశ్‌వర్మ



అక్కయ్యపాలెంలోని 'ఆంధ్రజ్యోతి' కార్యాలయంలో డ్రా తీసేముందు లక్కీడ్రా కూపన్లను కలుపుతున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రా విజేతలు వీరే...

విశాఖపట్నం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి' 'కార్ అండ్ బైక్ రేస్' లక్కీడ్రా కార్యక్రమం శనివారం సాయంత్రం విశాఖపట్నంలోని యూనిట్ కార్యాలయంలో జరిగింది. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ, 'సీఎంఆర్' గ్రూపుల అధినేత మావూరి వెంకటరమణ, 'ఐకానిక' ప్రాజెక్ట్సు మార్కెటింగ్ హెడ్ అవినాష్‌వర్మలు ముఖ్య అతిథులుగా హాజరై డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేశారు. వారి వివరాలు...

ప్రథమ బహుమతి : వీవీఎస్ మోహిత్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం

ద్వితీయ బహుమతి : బి.గోవిందసింగ్, రాజీవ్‌నగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం

తృతీయ బహుమతి : బళ్ల శివసుందరరావు, సెక్టార్-5, ఎంవీపీ కాలనీ, విశాఖపట్నం

యూనిట్ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా మోటార్ బైక్, రిఫ్రిజిరేటర్, స్మార్ట్ టీవీ అందిస్తుంది. మరో వంద మందికి కన్సొలేషన్ కింద రెండు వేల విలువైన గృహోపకరణాలు ఇవ్వనున్నది.

కన్సొలేషన్ బహుమతుల విజేతలు వీరే..

1. ఎంకే వెంకటేశ్వరరావు, తగరపువలస
2. అనకాపల్లి ద్రాక్షాయణి, గాంధీనగర్, అనకాపల్లి
3. దన్నాన నారాయణరావు, పీఎం పాలెం
4. నడింపల్లి సోమరాజు, తిమ్మాపురం
5. జి.మౌళి, కొమ్మాది
6. జీవీ సత్యనారాయణ, ములిపాక, మునగపాక
7. వైశ్రీనివాసరావు, వేములవలస
8. వై.సన్యాసిరావు, ఎం.వి.పి.కాలనీ
9. జీఎస్ శివప్రకాశ్, మద్దిలపాలెం
10. దాడి హసిని, గోవాడ, చోడవరం
11. ఎన్.వెంకట సిద్ధార్థ, ప్రహ్లాదపురం
12. పప్పు విజయలక్ష్మి, కృష్ణరాయపురం
13. జనపాన శ్రావణి, మధురవాడ
14. జిలక్ష్మి కనకదుర్గ, సుజాతానగర్
15. పీవీవీఎస్ఎన్ మూర్తి, ఎలమంచిలి
16. జి.వెంకటలక్ష్మి, ఆరిలోవ
17. బి.అనంతవంశీ, సీతంపేట
18. ఇయ్యపు జోగి, గొల్లలపాలెం, కొత్తవలస
19. కోడూరు సత్యనారాయణ, పాడేరు
20. ఎం.కృష్ణవేణి, తగరపువలస
21. బీఎస్ కళ, కేఆర్ఎం కాలనీ
22. బీఎస్‌వీఎస్ శివ, గోపాలపట్నం
23. ఎస్‌వీ రమణ, టీపీటీ కాలనీ
24. బి.లక్ష్మణరావు, అనకాపల్లి
25. ఎస్‌కే జరీనా, రవీంద్రనగర్
26. వి.సుబ్రహ్మణ్యం, కేఆర్ఎం కాలనీ
27. జి.దివ్యేశ్, గోపాలపట్నం
28. డి.శ్యామ్‌సుందర్, ఎండాడ
29. వి.దివ్య సీతాలక్ష్మి, కేఆర్ఎం కాలనీ
30. బి.ధనుంజయనాయుడు, శివాజీపాలెం
31. జి.కీర్తికుమారి, ఆర్ఆర్‌వీ పురం
32. జి.విజయలక్ష్మి, మాధవదార
33. పి.నవనీత్, మర్రిపాలెం
34. గుండు హరనాథరావు,నాయుడుతోట
35. ఎస్.శ్రీహరి, కరాస
36. బి.రమేశ్‌చౌదరి, కూర్మన్నపాలెం
37. బి.త్రివేణి, మహారాణిపేట
38. ఎన్‌జీ సాగరిక, కప్పరాడ
39. జి.రామకృష్ణ, శ్రీనగర్
40. జి.సంజీవని, బర్మా కాలనీ
41. వీఎస్ ప్రియాంక, కైలాసపురం
42. జి.పద్మ, సీబీఎం కాంపౌండ్
43. పివిజయ్‌కుమార్, మాధవదార
44. బీఎస్ రావు, రాజేంద్రనగర్
45. జీవీ లక్ష్మి, మాధవదార, వుడా కాలనీ
46. బీవీ లక్ష్మి, సీతమ్మధార
47. పప్పు గణేశ్వరరావు, లంక ధర్మవరం
48. జి.విజయలక్ష్మి, అబీద్‌నగర్
49. ఎన్.బాలకృష్ణ, కొత్తూరు, సబ్బవరం మండలం
50. ఎం.రామారావు, ఎలమంచిలి
51. ఎం.సన్యాసిరావు, అనకాపల్లి
52. కొప్పరపు సద్గుణరావు, ఆరిలోవ
53. కొమర ప్రదీప్‌కుమార్, సబ్బవరం
54. పి.కల్యాణి, సంగివలస
55. ఎం.వరహాలు, వుడ్ పేట, అనకాపల్లి
56. మండా సూర్యాబాయ్, సింహాచలం
57. టంగుటూరి సత్యనారాయణ, గాజువాక
58. బి.శ్రీనివాస్, రైల్వే న్యూకాలనీ
59. బుగత శ్రీనివాసరావు, మద్ది, పద్మనాభం
60. పి.మణికంఠ అజయ్, గోపాలపట్నం
61. మహాలక్ష్మి ఫ్యూయల్ నీడ్స్, అచ్యుతాపురం
62. ఎస్.ధనలక్ష్మి, రాజేంద్రనగర్
63. సరిపల్లి శ్రీకాంత్, పెందుర్తి
64. ఎస్.తులసి, కంచరపాలెం
65. పెదపాటి ప్రకాశరావు, నర్సీపట్నం
66. వర్ధన్, ఓల్డ్ శారదానగర్, అనకాపల్లి
67. పి.కృష్ణమాచార్యులు, పెదగంట్యాడ
68. ఎం.మధుకర్, ఎం.వి.పి.కాలనీ, విశాఖ
69. బి.నర్సింహమూర్తి, బుచ్చిరాజుపాలెం
70. ఆర్.మురళీధరరావు, వేపగుంట, విశాఖ
71. సీహెచ్ శ్రీనివాసరావు, చందనపురి కాలనీ
72. కె.గాయత్రి, పెందుర్తి
73. బి.వరలక్ష్మి, కృష్ణానగర్, విశాఖ
74. బి.వెంకటరామయ్య, మురళీనగర్, విశాఖ
75. వి.వెంకటరెడ్డి, విశాలాక్షినగర్, విశాఖ
76. సీహెచ్ రమాదేవి, సింహాచలం
77. పి.అప్పారావు, ఎలమంచిలి
78. బి.శివశంకర ప్రసాద్, అనకాపల్లి
79. సుంకరి చిన్నారావు, ఎలమంచిలి
80. నీలి అప్పారావు, కొమ్మాది, విశాఖ
81. ఆడారి నాగేశ్వరరావు, మునగపాక
82. రాళ్లపల్లి నారాయణరావు, కశింకోట
83. వి.ఇంద్రావతి, భీమిలి
84. బి.వాసుబాబు, కూర్మన్నపాలెం
85. దండేపల్లి రామలక్ష్మి, నర్సీపట్నం
86. ఎస్‌కే సమీరా సుల్తానా, గొల్ల కంచరపాలెం
87. ఆర్.లక్ష్మి, మధురవాడ, విశాఖ
88. ఎస్.సురేశ్, సీబీఎస్ కాంపౌండ్, విశాఖ
89. ఎం.మహాలక్ష్మి, ఎన్‌జీవో కాలనీ, విశాఖ
90. చల్లా శివరామకృష్ణ, గాజువాక
91. ఎం.రామారావు, ఎలమంచిలి
92. మళ్ల గణేశ్వరరావు, ఎలమంచిలి
93. ఎస్.బ్రహ్మేశ్వరి, పాయకరావుపేట
94. డి.సారథి, రామాలయం వీధి
95. ఎల్.గోవిందకుమార్, సుజాతానగర్
96. యు.దత్త జగ్గారావు, చెట్టుపల్లి
97. ఎస్‌కే శిరాజుద్దీన్, నాయుడుతోట
98. వై.రమ్య, గొలుగొండ
99. పడాల సాయికుమార్, ఎలమంచిలి
100. బి.ప్రసాద్, రాజేంద్రనగర్

మూడేళ్లుగా 'ఆంధ్రజ్యోతి'ని చదువుతున్నాం



- వి.నవీన్‌కుమార్, విశాఖపట్నం
(వీవీఎస్ మోహిత్, ప్రథమ బహుమతి విజేత తండ్రి)

మేం అక్కయ్యపాలెంలోని ఎస్ఎస్ఆర్ రెసిడెన్సీలో ఉంటున్నాం. గత మూడేళ్లుగా ఆంధ్రజ్యోతి పేపరును చదువుతున్నాం. ఇందులో అన్ని పేపర్ల కంటే భిన్నమైన వార్తలు వస్తుంటాయి. లోకల్ వార్తలు చదివేందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తుంటాం. రాజకీయ కథనాలు బాగుంటాయి. ప్రతి పేజీలోనూ వచ్చే వార్తలు ఎంతో బాగుంటాయి. ఇప్పటికి రెండోసారి కూపన్లు పంపాం. రెండో ప్రయత్నంలోనే ప్రథమ బహుమతి సాధించడం ఎంతో ఆనందంగా ఉంది. లక్కీ డ్రాలో బైక వచ్చినట్టు చెప్పడంతో మా ఆనందానికి అవధులు లేవు.

15 ఏళ్లుగా 'ఆంధ్రజ్యోతి' పాఠకుడిని..



- బి.గోవిందసింగ్, ద్వితీయ బహుమతి విజేత, విశాఖ

పదిహేనేళ్ల నుంచి ఆంధ్రజ్యోతి పత్రిక చదువుతున్నాం. పేపర్ మొత్తం పూర్తిగా చదవడాన్ని నాతో పాటు ఇంట్లోని ఆడవాళ్లు కూడా అలవాటు చేసుకున్నారు. గత మూడు, నాలుగేళ్లుగా కూపన్లు పంపుతున్నా. ఈసారి ద్వితీయ బహుమతి వచ్చిందని ఫోన్ చేసి చెప్పడంతో ఎంతో ఆనందమేసింది. దీనిని 'ఆంధ్రజ్యోతి' పాఠకుడిగా నాకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నా.

'కొత్త పలుకు' తప్పకుండా చదువుతా



- బళ్ల శివ సుందరరావు, ఎంవీపీ కాలనీ, విశాఖ

ఎంకే బిల్డర్స్‌లో పర్చేజింగ్ మేనేజర్‌గా చేస్తున్నాను. పది సంవత్సరాలుగా ఆంధ్రజ్యోతి పత్రిక చదువుతున్నా. టీవీలో వార్తల కోసం ఏబీఎన్ చానల్‌నే చూస్తాంటాం. పత్రికను ఉదయం పూర్తిగా చదివాకే బయటకు వెళతాను. మెయిన్ మొదటి రెండు, మధ్య పేజీల్లో అన్నీ చదువుతాను. నా భార్య కూడా మొదటి పేజీ, సినిమా పేజీ తప్పకుండా చదువుతుంది. నవ్యలో వచ్చే కథనాలు ఎంతో ఆసక్తికరంగా ఉంటాయి. 'కొత్త పలుకు' ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. అందువల్ల ప్రతివారం మిస్ కాకుండా చదువుతుంటా.

లేటరైట్ తవ్వకాలకు చకాచకా ఏర్పాట్లు

- భమిడికలొద్దిలో 5.31 లక్షల క్యూబిక్ మీటర్లకు అనుమతి
- తెరవెనుక కూటమి నేతలు
- అసనగిరిలో రెండు క్వారీలకు దరఖాస్తు

విశాఖపట్నం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సరుగుడు, సుందరకోట పంచాయతీల పరిధిలో అత్యంత విలువైన లేటరైట్ తవ్వకాలకు చకాచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వివాదాస్పదమైన భమిడికలొద్దిలో ఏడాదికి 5.31 లక్షల క్యూబిక్ మీటర్ల లేటరైట్ తవ్వకాలకు గనులు, అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖల నుంచి అనుమతులు తీసుకున్నారు. కొయ్యూరు మండలానికి చెందిన జర్తా లక్ష్మణరావు అనే గిరిజనుడి పేరిట భమిడికలొద్దిలో 121 హెక్టార్ల విస్తీర్ణంలో లేటరైట్ తవ్వకాలకు 2021లో తొలుత అనుమతులు వచ్చాయి. గత ప్రభుత్వంలో లక్ష్మణరావు పేరిట వైసీపీ కీలక నేత కుమారుడు స్వయంగా లేటరైట్ తవ్వి తరలించారు. లేటరైట్ తరలింపునకు భమిడికలొద్ది నుంచి పొరుగునున్న కాకినాడ జిల్లా రౌతులపూడి వరకు అటవీ, రెవెన్యూ భూముల్లో వేలాది చెట్లు కొట్టి, భారీ రహదారి నిర్మించారు. చివరకు ఎన్జీటీ జోక్యంతో విచారణ నిర్వహించారు. అయినప్పటికీ భమిడికిలొద్దిలో గత ప్రభుత్వం గద్దె దిగే ముందు వరకూ తవ్వకాలు కొనసాగాయి. ఆ తరువాత ఎన్నికలు రావడంతో ఆపారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత కూటమిలోని ఒక పార్టీకి చెందిన కీలక నేతల ప్రోద్బలంతో లేటరైట్ తవ్వకాలకు మరోసారి జర్తా లక్ష్మణరావు గత ఏడాది దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో గనులు, అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖలకు చెందిన అధికారులు గత ఏడాది డిసెంబరులో భమిడికలొద్దిలో క్వారీ ప్రాంతాన్ని సందర్శించారు. ఇటీవల లేటరైట్ తవ్వకాలకు అనుమతులు వచ్చాయి. తాజాగా వచ్చిన ఉత్తర్వుల మేరకు వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు తవ్వకాలకు అనుమతులు మంజూరుచేశారు. భమిడికలొద్దిలో లేటరైట్ తవ్వకాలకు సంబంధించి లీజుదారుడు జర్తా లక్ష్మణరావు అయినప్పటికీ.. తెర వెనుక అప్పుడూ, ఇప్పుడూ చక్రం తిప్పుతున్నది మాత్రం ప్రభుత్వంలో పలుకుబడిన కలిగినవారే కావడం గమనార్హం. ఇదే పంచాయతీలోని అసనగిరిలో లేటరైట్ తవ్వకాలకు 2016లో లీజు పొందిన వ్యక్తి ...ఇప్పుడు మరోమారు రెండు క్వారీల్లో తవ్వకాలకు దరఖాస్తు చేశారు. ఒకచోట ఏడాదికి 1.9 లక్షలు, మరోచోట 2.73 లక్షల క్యూబిక్ మీటర్ల లేటరైట్ తవ్వకాలకు గనులు, అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖలు రేపోమాపో అనుమతులు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఈ వ్యవహారం వెనుక కూడా కూటమి పార్టీ నేతలు ఉన్నట్టు చెబుతున్నారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	104.00
లైవ్ ధర	124.00
విత్ స్కిన్	218.00
స్కిన్ లెస్	228.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	455
విజయనగరం	459
శ్రీకాకుళం	459

పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర

అనకాపల్లి టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పేదలు, బడుగు వర్గాల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని రాష్ట్ర భూగర్భ, గనులశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక రింగురోడ్డులోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో కోటి మంది సభ్యులున్నారన్నారు. పేదరికం లేని సమాజం నిర్మించాలన్న లక్ష్యంతో చంద్రబాబు ఉన్నారన్నారు. ఆ దిశగా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. కార్యకర్తల సంక్షేమానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకుంటున్నారు. ఎంపీ సీఎం రమేశ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమన్నారు. పార్టీకి కార్యకర్తలే అండ అని తెలిపారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని, ఇందుకోసం అసెంబ్లీలో తీర్మానం పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ఆరోపించారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధిపథంలో నడుస్తున్నదన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర. చిత్రంలో ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యేలు కేఎస్ఎన్ఎస్ రాజు, సుందరపు, కొణతాల, పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల, మాజీ మంత్రి దాడి, తదితరులు

టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుందరపు విజయ్‌కుమార్, కేఎస్ఎన్ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద సత్యనారాయణ, గవిరెడ్డి రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని, డాక్టర్ కేకేవీపీ నారాయణరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర, ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణలను మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబులు సత్కరించారు.

పత్రికా పఠనంతో ప్రపంచ జ్ఞానం

... 7వ పేజీ తరువాయి

డ్రా ద్వారా ద్వితీయ బహుమతి విజేతను ఎంపిక చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్షరమే ఆయుధమంటూ వినూత్నమైన ఒరవడితో 'ఆంధ్రజ్యోతి' ముందుకు సాగుతోందన్నారు. సంక్రాంతి సమయంలో ముగ్గులు పోటీలు కూడా నిర్వహిస్తోందని, ఈ విధంగా పాఠకులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. లక్కీ డ్రాలో మూడో విజేతను ఎంపిక చేసిన ఐకానిక్ ప్రాజెక్ట్ మార్కెటింగ్ హెడ్ అవినాష్‌వర్మ మాట్లాడుతూ ప్రింట్ మీడియాలో ప్రముఖ సంస్థగా కొనసాగుతోన్న 'ఆంధ్రజ్యోతి' పాఠకులకు ప్రోత్సాహకాలను అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో సర్క్యులేషన్ డైరెక్టర్ టి.రామకృష్ణారావు, బ్రాంచ్ మేనేజర్ కె.రామకృష్ణారావు, సిస్టమ్స్ మేనేజర్ ఎం.కిశోర్‌బాబు, ఎడిషన్ ఇన్‌చార్జి ఎల్.వి.రామాంజనేయులు, బ్యూరో ఇన్‌చార్జి యర్రా శ్రీనివాసరావు, సర్క్యులేషన్ ఇన్‌చార్జి బీవీవీ సత్యనారాయణ, అడ్వర్‌టైజ్‌మెంట్ ఇన్‌చార్జి శ్రీనివాసచక్రవర్తి, ప్రొడక్షన్ ఇన్‌చార్జి కుమార్, సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు నాళ్ల ఆదినారాయణ, రెడ్డి వెంకటరావు, పలు విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాకు రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులు

... 7వ పేజీ తరువాయి

సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం హయాంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. నర్సీపట్నం, మాడుగుల, చోడవరం నియోజకవర్గాల్లోనూ పారిశ్రామిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పెందుర్తి, పాయకరావుపేట, ఎలమంచిలి నియోజకవర్గాల పరిధిలో కెమికల్ పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలతో చర్చిస్తున్నామని తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గానికి కేంద్రీయ విద్యాలయం మంజూరైందని, త్వరలోనే పెందుర్తి, పాయకరావుపేట, ఎలమంచిలిలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అనకాపల్లి పరిసరాల్లో క్వారీల్లో ఎంపీకి వాటాలు ఉన్నాయని దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులు మీడియా సమక్షంలో నిరూపించాలని సవాల్ విసిరారు. ఎంపీ పేరుతో ఎవరైనా క్వారీల్లో, ఇతరత్రా తప్పుడు చర్యలకు పాల్పడితే తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించానన్నారు. ఈ సమావేశంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే రామానాయుడు, బీజేపీ నాయకులు సురేంద్ర మోహన్, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్ సందడి

... 7వ పేజీ తరువాయి

ఇషాన్ కిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆసీస్‌పై అద్భుత సెంచరీ సాధించిన నితీష్‌కుమార్...తొలిసారి సొంత గ్రౌండ్‌లో ఐపీఎల్ మ్యాచ్ ఆడనున్నాడు. ఈ నేపథ్యంలో క్రీడాభిమానులు అతనిపై అంచనాలు పెట్టుకున్నారు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్ విషయానికి వస్తే తొలి మ్యాచ్‌లో వీరవిహారం చేసి జట్టుకు అద్భుతమైన విజయాన్ని అందించిన మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ అశుతోష్‌శర్మకు తోడు స్టబ్స్, డుప్లెసిస్, అభిషేక్ పోరెల్ వంటివారు రాణిస్తే భారీ స్కోరు సాధించే అవకాశాలున్నాయి. ఈ మ్యాచ్‌కు కూడా కేఎల్ రాహుల్ హాజరయ్యే అవకాశాల్లేవు.

పిచ్‌పై అంచనాలు

ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలోని పిచ్ (వికెట్)పై 200కు పైగా స్కోరు వచ్చే అవకాశాలున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. అలాగే టాస్ కూడా కీలకం అవుతుందని భావిస్తున్నారు. ఈనెల 24 జరిగిన తొలి మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై తొలుత బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 209 పరుగుల స్కోరు చేసింది. ఆదివారం జరిగే మ్యాచ్‌లో తొలి బ్యాటింగ్ చేసే జట్టు ప్రత్యర్థులకు 250 పరుగుల వరకు లక్ష్యాన్ని నిర్దేశించే అవకాశాలున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ముమ్మర సాధన

కీలక మ్యాచ్‌లో తలపడేందుకు ఇరుజట్ల ఆటగాళ్లు శనివారం ముమ్మర సాధన చేశారు.

ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాళ్లు ఐదు రోజులుగా సాధన కొనసాగించగా, శుక్రవారం సాయంత్రం నగరానికి చేరుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్లు శనివారం ఒక్కరోజు సాధన చేసే అవకాశం లభించింది.

ప్రభావం చూపని టికెట్ల ధర

దాదాపు 25 వేలకుపైగా సీటింగ్ సామర్థ్యం కలిగిన స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్, లఖనవూ జట్ల మధ్య ఈ నెల 24న జరిగిన తొలి మ్యాచ్‌కు 70 శాతం వరకూ సీట్లు నిండాయి. అయితే ఆదివారం జరిగే మ్యాచ్‌కు క్రీడాభిమానులు ఆసక్తి కనబరచడంతో శనివారం సాయంత్రానికి రూ.ఆరు వేల టికెట్లు మినహా మిగిలినవన్నీ పూర్తిగా అమ్ముడైపోయాయి.

ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు (అంచనా): అక్షర పటేల్ (కెప్టెన్), మెక్‌గుర్క్, డుప్లెసిస్, అభిషేక్ పోరెల్, సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్, అశుతోష్ శర్మ, విప్‌రాజ్ నిగమ్, మిచెల్ స్టార్క్, కులదీప్ యాదవ్, మోహిత్ శర్మ, ముకేష్‌కుమార్

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు (అంచనా): కమిన్స్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీష్‌కుమార్‌రెడ్డి, ఇషాన్ కిషన్, హెన్రిచ్, అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్, జంపా, సిమ్రన్‌జీత్, హర్షల్ పటేల్, మహ్మద్ షమి.

గురుకులాల దరఖాస్తులకు గడువు పొడిగింపు

పాడేరు, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఏపీ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పొడిగించారని గురుకులాల జిల్లా కన్వీనర్ జేఎస్.సంధ్యాభార్గవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 31 నాటికి ముగుస్తుందని, విద్యార్థుల సౌకర్యార్థం ఏప్రిల్ 6వ తేదీ వరకు గడువు పొడిగించారన్నారు. గురుకులాల్లోని 5, 6, 7, 8 తరగతుల్లో బ్యాక్ ల్యాగ్ సీట్లు భర్తీకి, జూనియర్ ఇంటర్మీడియట్, డిగ్రీలో ప్రవేశాలకు సీట్లు భర్తీ చేస్తున్నారు. అర్హులైన విద్యార్థులు http://apr.apcfss.in వెబ్‌సైట్‌లో లాగినై దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.